ANDHRA JYOTI Vijayawada, Regd, No H 543 ఉదయం 122121 ★★ Telephone 1343

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone : 2347
TEXMO
ఒక సంవత్సరం గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, Grams : Texmotor పార్క్ రోడ్, విజయవాడ-1

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

3 సం॥ దాటిన బాల బాలికలకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో శిక్షణ ఇవ్వబడును రూపాలు వసతి కలదు
ప్రగతి కాన్వెంట్
నిటి టెక్నికల్ కాలేజీ రోడ్డు, సూర్యారావుపేట విజయవాడ 2
ప్రొప్రైటర్ యలమంచిలి చంద్రశేఖర్, M.A., M.Ed., L.T.

సంపుటి 6 :: సంచిక 353 | విజయవాడ, జూన్ 26, 1966 ఆదివారం | 10 పేజీలు :: 15 పైసలు

కృష్ణా, గోదావరి డెల్టాలకు ముంపుబెడద తొలగింపు

సానుభూతితో మిత్రాకమిటీ సూచనలను పరిశీలించడానికి ప్రధానమంత్రి హామీ

ఉక్కు ఫ్యాక్టరీ విషయమై ప్రస్తుతం ఏమీ చెప్పజాలనని శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

విజయవాడకు వచ్చినసందర్భంలో లక్షలాది ప్రజల హార్దికస్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 25—

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో ముప్పుగనీటి పారుదల పథకాలపై మిత్రా కమిటీ సిఫారసులను ఆమోదించే విషయం తప్పనిసరిగా పరిశీలించగలమని, దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి చర్యలతో పాటు వీటిని అమలుజరిపే ప్రతిపాదనను యోచించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ హామీ నిచ్చారు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం ఇక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పైహామీ నిచ్చారు. ఆమె ప్రసంగాన్ని "మీ సుందరమైన భాషలో మాట్లాడలేకుండుట" క్షమించవలసిదిగా పేర్కొంటూ ప్రారంభించారు.

ప్రగతి కోసమే, వర్షపుపుగా, వసతి వంటలతో వుండే ఈ ప్రాంతానికి తాను విచ్చేసినందులో వచ్చినని అన్నారు.

సారవంతమైన పంట పొలాల నుంచి పంట నిధులను ప్రజలకు పూర్తిగా అందజేయాలని, భవిష్యత్తులో ఆ నిధినంపదను ప్రజల జీవితాలను శోధయమానం చేయాలని ఆమె అన్నారు.

ముఖ్య సమస్యలు

దేశంలో పేదరికం నిర్మూలన నేటి సమస్య కాదని, శతాబ్దాలుగా ఇది మనలను పీడిస్తున్నదని, పేదరికాన్ని పారద్రోలడానికి సమైక్యంగా కృషి జరపాలని ఆమె ఉద్బోధించారు

పంచవర్ష ప్రణాళికం ద్వారా దేశంలో పురోభివృద్ధిని సాధించామని, గణనీయమైన అభివృద్ధి కొన్ని ప్రాంతాలలో కన్పిస్తున్నదని ఆమె అన్నారు. అయితే కొన్ని ప్రాంతాలు ఇంకా వెనుకబడి వున్నవని, పేదలు, వనరుల కొరత వీటి అభివృద్ధికి అవాంతరంగా నిలిచినవని ఆమె అన్నారు

సమగ్ర అభివృద్ధికి దేశ సౌభాగ్యాన్ని జాతి సంపదను ఇనుమడింపచేయాలని ఆమె అన్నారు. వ్యక్తిగత సంపదే కాదు, దేశ సంపద పెరగాలని. ఇందుకు వంటపొలాలలోను ఫ్యాక్టరీలలోను అధికోత్పత్తిని సాధించాలని ఆమె అన్నారు.

ప్రణాళికావరణంలో పురోగమిస్తున్నామని, మూడవ పంచవర్ష ప్రణాళిక అంచనంగా సఫలీకృతంకాని మాట వాస్తవమేనని, కాని ప్రగతిపథపై కృషి మరింత ముందుకు పోవడానికి దోహదం చేసినదని ఆమె వివరించారు.

ఇటీవల జరిగిన సంపుటవలను శ్రీమతి ఇందిరాగాంధి సమీక్షించారు. పరిహద్దు సమస్యలు, మున్నెన్నడూ కలవి, పరిష్కరించే రీతిలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడడం మున్నగువాటి ప్రస్తావించి, ప్రజలపై భారం పడిందని ఆమె అన్నారు.

ఇండో-పాక్ సంఘర్షణవలన విదేశ సహాయం ఆగిపోయినదని ఆమె అన్నారు. మన అడుపులోలేని పంటబడులవలన క్లిష్టపరిస్థితి ఏర్పడినదని, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని ఆమె వివరించారు.

దేశ పరిస్థితిని సమీక్షించిన తర్వాత ఆమె రూపాయి విలువ తగ్గింపు దాటిసిన పరిణామాలను వివరించారు. రూపాయి విలువ తగ్గింపు తాము గైకొన్న నిర్ణయం ప్రజల అనుమతి కోరితియగదని తాము ఊహించామని అన్నారు.

అయినప్పటికీ ఎంతో ఆలోచించి తర్వాతనే ఆ నిర్ణయాలను నిశితంగా అవగాహన చేసుకొన్న తర్వాత రూపాయి విలువ తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని ఆమె అన్నారు.

దాని పర్యవసానంగా పలువురు కొంత బాధపడ్డారని తమకు తెలుసు అని ఆమె అన్నారు.

రూపాయి విలువ తగ్గింపుపోయిన పక్షంలో ప్రజలు నిరవధికంగా బాధపడి పోయేవారని వుండేదని ఆమె అన్నారు

వాస్తవ పరిస్థితి గుర్తించడం మినహా తాము ఇతరత్రా విధ్యుక్తం కాలేకపోవలేదని ఆమె అన్నారు.

రూపాయి విలువ అంతరంగికంగా పతనంకాలేదని ప్రజలు ఇప్పటికన్నదే గుర్తించి వుంటారని, రూపాయికి వంద నయాపైసలు విలువగా మార్పు లేదని, విదేశ మారకం ద్రవ్యంగా దాని విలువ పతనమైనదని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఇప్పుడు మనం ఎగుమతులను అధికం చేయడం సాధ్యపడగలదని, సంప్రదాయిక వరకులనే కాక, కొత్త వస్తువులను, విదేశాలకు పంపవచ్చునని ఆమె అన్నారు.

ప్రజలు ప్రదర్శించే ఉత్సాహం, విశ్వాసం కృషిపైన మన ఎగుమతుల అభివృద్ధి ఆధారపడి వున్నదని ఆమె ఈ సందర్భంలో హెచ్చరించారు.

ఎగుమతుల పెంపుదలకు ప్రభుత్వం పూర్తి సహాయం అందజేయగలదని ఆమె హామీ నిచ్చారు.

ఎగుమతి వస్తువుల నిర్ణీత ప్రమాణాలను పరిరక్షించాలని, అంతేగాని తక్కువ ప్రమాణాలుగల వాటిని ఎగుమతిచేయరాదని ఆమె వివరించారు.

రూపాయి విలువ తగ్గింపు పర్యవసానంగా విదేశాలనుంచి దిగుమతిచేసుకొనే వస్తువుల ధరలు పెరగగలవని అయితేనేమి, విత్తాన్ని వస్తువులు, వ్యవసాయ పరికరాలు, క్రిమి సంహారక ఔషధాలు మున్నగువాటి ధరలు పెరగకుండా చూడగలమని ఆమె హామీ నిచ్చారు.

ఆత్మవిశ్వాసమైన వాటి ధరలు పెరగకుండా కంట్రోల్ పరిధిలోనుంచి మినహాయించగలమని మిగిలిన విదేశ వస్తువుల ధరలు పెరగగలవు కాబట్టి వున్నదని ఆమె అన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమం రోజులలో ప్రదర్శించినదీక్షను ఇప్పుడు ప్రజలు ప్రదర్శించాలని, స్వదేశ వస్తువులకు ప్రోత్సాహం ఇవ్వాలని అప్పుడే అధికోత్పత్తి సాధ్యపడగలదని ఆమె అన్నారు.

స్వదేశ వస్తువుల తయారు చేయడంలో అన్నతి ప్రమాణాలను పాటించాలని ఆమె జ్ఞప్తి చేశారు.

అప్పుడే మనం దిగుమతులను తగ్గించగలమని, విదేశ మారకద్రవ్యాన్ని పొదుపు చేసుకొనగలమని అన్నారు.

అధికోత్పత్తి ప్రధాన సమస్య

అన్ని రంగాలలోను అధికోత్పత్తి సాధనే ప్రధాన సమస్య అని ఆమె పేర్కొన్నారు

పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో అధికోత్పత్తిని ఇనుమడింపచేయాలని ఆమె ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధిని సాధించినదని, కాని పెద్దగా ఈ అభివృద్ధి లేదని, అందుచేత పారిశ్రామికరంగ స్వావలంబనకు తోడ్పాటును అందజేయవలసిన అవసరం వున్నదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధితోపాటు వ్యవసాయరంగంలో అభివృద్ధిని సాధించాలని వనరులను అల్పి వాడుకోవాలి

ఆమె ఉద్ఘాటించారు. విజయవాడ ప్రాంతంలో అధికంగా పండించే పండ్లు వున్నదని, మరికొన్ని

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడ డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో 25 వ తేదీ ఉదయం జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తున్న దృశ్యం

ప్రధాని క్షమాపణ

విజయవాడ, జూన్ 25— వధువు మైన తెలుగు భాషలో కాకుండా ఇంగ్లీషులో ప్రసంగిస్తున్నందుకు తనను క్షమించవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విజయవాడ పౌరులను కోరారు.

సస్యశ్యామలమైన, సౌభాగ్యవంతమైన ఈ ప్రాంతానికి రావడం తనకు సర్వదా సంతోషదాయకమని కూడా ఆమె అన్నారు.

వైద్య విద్యార్థినులు పెళ్లి చేసుకోవచ్చా?

వరంగల్లు సభలో ముఖ్యమంత్రి సందేహం

వరంగల్లు, జూన్ 25— కాకతీయ మెడికల్ కాలేజి విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విశ్వ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వైద్యవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులు పెళ్ళిచేసుకోవాలా, లేదా, అనే ఒక ప్రశ్నను లేవదీశారు.

విద్యార్థినులు ఎంతోమంది వైద్య శాస్త్రం చదవడం తమకు ఆనందాన్నిస్తున్నదని కాని, తరువాత వారు పెళ్లి చేసుకుంటున్నారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ వైద్య విద్య నభ్యసించిన స్త్రీలు పెళ్లిచేసుకోవడంలో తప్పు లేదని వారు అవివాహితులుగా తమ శక్తి మేరకు సమాజానికి కూడ ఉపయోగపడతారని అన్నారు.

వైద్య శాస్త్రంతో తనకు ఎంతో కాలంగా సంబంధం ఉన్నదని, స్వాతంత్ర్యోద్యమ సమయంలో బ్రిటిష్‌వారి పాశవికతకు గురైన్నవారికి వైద్య సహాయం అందించడం తమ బాధ్యతగా చేసినట్లు తాను. మరి కొందరు కాంగ్రెసు వలంటీర్లు సర్వస్వాగ్ నేర్పుతున్నామని శ్రీమతి గాంధి అన్నారు.

కంపెనీల శాసనం గురించి చర్చించడానికి దక్షిణ భారత వాణిజ్యసంఘాలు ఏర్పాటుచేసిన గోష్ఠిని కేంద్ర సహాయ మంత్రి శ్రీ పట్టాభిరామన్ జూన్ 25న ప్రారంభిస్తూ దేశంలో పెద్ద కంపెనీలకుగల ప్రాధాన్యాన్ని సమీక్షించేట్టు మద్రాసు వార్త.

లోకంతీరు

"ఆ ధరలకి మాదగ్గిర దొరకవు. ఆకాశవాణి వారిదగ్గిరే కొనుక్కోండి!"

ప్రొఫెసర్ శ్రీనివాస అయ్యంగార్

ఆంధ్ర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా నియామకం

హైదరాబాద్, జూన్ 25— ఆంధ్ర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ వి. ఆర్. శ్రీనివాస అయ్యంగార్‌ను రాష్ట్ర గవర్నర్ నేడు నియమించారు.

యూనివర్శిటీ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ ఈ నియామకం చేశారు.

డాక్టర్ వి. ఎల్. నారాయణ స్థానంలో ప్రొఫెసర్ అయ్యంగార్ వైస్-ఛాన్సలర్ పదవిని స్వీకరిస్తారు.

యూనివర్శిటీ ప్రో-ఛాన్సలర్‌గా శ్రీ వి. వి. జి. రాజును గవర్నర్ తిరిగి నామినేట్ చేశారు.

వ్యవసాయంతోపాటు పరిశ్రమల అభివృద్ధి

విజయవాడలో 'జవహర్ ఆటోనగర్'కు శంకుస్థాపనచేస్తూ ప్రధాని ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 25—

వ్యవసాయంతోపాటు, పరిశ్రమలుకూడా అభివృద్ధి చెందవలసిందేనని, ఈ రెండింటిలో దేనినీ ఉపేక్షించడం తగదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ జవహర్ ఆటోనగర్‌కు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో స్పష్టంచేశారు.

270 ఎకరాలలో నిర్మింపబడనున్న జవహర్ ఆటోనగర్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి మధ్యాహ్నం 12.15 గంటలకు శంకుస్థాపనచేస్తూ అభివృద్ధి కార్యక్రమం కొనసాగించాలంటే ప్రతి అడుగు జాగ్రత్తగా చూచుకొని వేయాలని అన్నారు.

ఆటోనగర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వనంగిస్తూ ఇలా అన్నారు: "19 సంవత్సరాలలో మన దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చాలా తృప్తికరంగా వున్నాయి. ఒక కార్యక్రమం కొనసాగించాలంటే ప్రతి అడుగు జాగ్రత్తగా చూచుకొని వేయాలి. జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు, దేశానికి ఉపయోగపడేవిగా వుండాలి.

"మన దేశంలో గడచిన కాలం నుంచి ఒకవాదం కొనసాగుతోంది. దేశం వ్యాపారంగా అభివృద్ధిపొందాలా? లేక పారిశ్రామికంగా అభివృద్ధిపొందాలా? అని. కాని నేడు దేశంలో వ్యవసాయాన్ని, పరిశ్రమలను కూడా అభివృద్ధివరచుకోవాలి. వ్యవసాయానికి, పరిశ్రమలకు అవినాభావ సంబంధం కలదు. ఒకదాని అభివృద్ధిలో రొకటి ముడివడి వున్నది."

పొలంలో పనిచేసే రైతు, కార్మికులలో పనిచేసే కార్మికులు నేడు దేశాభ్యుదయానికి ముఖ్యులు. వారి పురోగతి ఉత్పత్తి శక్తిపైన దేశ పురోభివృద్ధి ఆధారపడి వున్నది" అని ఆమె అన్నారు

అగ్నిబాధితులపట్ల సానుభూతి

"ఇటీవల విజయవాడ పరిసర ప్రాంతాలలో జరిగిన అగ్నిప్రమాదాలపట్ల అగ్నిబాధితులపట్ల తమ సానుభూతి వ్యక్తంచేస్తూ ఇలా అన్నారు: "మనుష్యులు ఇట్టి అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. అగ్నినిరోధక పరికరాలతో ఇళ్ళు నిర్మించుకొనాలి. తగినన్ని అగ్ని మాపక దళాలను సమకూర్చుకొనాలి. వీధులను విశాలంగా ఒక నిర్ణీత పథకంపై ఏర్పాటుచేసుకుని గృహనిర్మాణం క్రమబద్ధులలో నిర్మించుకొనాలి.

"మన దేశంలో ఇలాంటివి అనేకం పరిష్కారం చేసుకొనవలసి వున్నవి. పాత పద్ధతులను విడనాడి, నవీనమార్గాలను ప్రజలు అనుసరిస్తారని నమ్ముతున్నాను. గతంలోని మంచిని, ఈ కాలంలోని మంచిని, రెండింటిని తోడించి దేశాభివృద్ధికి ఉపయోగపడేటట్టు చూడాలి.

"ఈ ఎన్నికలలో పనిచేసే కార్మికులకు నాకు భరోసా కలదు. మీరు చేసే కృషి పరించి ఆంధ్రప్రదేశ్‌కు సౌభాగ్యం కలిగేటట్టు చేస్తారని ఆశిస్తున్నాను." అని ఆమె ఉపన్యాసాన్ని ముగించింది.

ఇంతకు పూర్వం ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి స్వాగతం చెబుతూ ఇలా అన్నారు: "ఆంధ్రదేశంలో విజయవాడ అభివృద్ధిలో ప్రముఖపాత్ర వహిస్తోంది. పారిశ్రామికంగా కూడా అభివృద్ధి పొందుతోంది. ఇక్కడ 160 ఫాక్టరీలలో అనేక రకాల వస్త్రములు, మోటారు కార్ల విభాగాలు తయారు చేస్తున్నారు. ఈ ఆటోనగర్ నిర్మాణం ఆంధ్రప్రదేశ్‌కు ఉపయుక్తంగా వుండగలదు. శ్రీమతి ఇందిరాగాంధి ఆశీర్వాదంతో ఈ ఆటోనగర్ అతికాలంలో పురోభివృద్ధి చెందగలదు" అని ఆయన అన్నారు.

ప్రధానికి ఘనస్వాగతం

గన్నవరం విమానంలో నేడు ఉదయం 8 గంటలకు వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజయవాడ పౌరులు అపూర్వ స్వాగతం మిచ్చారు.

ఆమె ప్రయాణంచేసిన ప్రత్యేక విమానం సరిగా తొమ్మిది గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరింది.

(మిగతా 9 వ పేజీలో)

ప్రధానికి పొందూరు చీరె బహూకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జూన్ 25— విజయవాడ మహిళలు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సందర్శన సందర్భంలో ఉత్సాహంతో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడమే గాక ఆమెకు "పొందూరు ఖాదీ చీరెను" బహూకరించి వీడ్కోలు చెప్పారు.

భారత మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి వి. కోటేశ్వరమ్మ, కలెక్టర్ సరోజిని ప్రధానికి ప్రఖ్యాత పొందూరు చెల్లచీరను, విమానాశ్రయంలో బహూకరించారు.

ఇంతకు పూర్వం ప్రధానికి "జవహర్ జగన్" (పిల్లల అటవస్తువుల బ్రిక్రీ) పోటీలు అప్పగించబడ్డాయి. వీరు ప్రధానికి బహూకరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి విదేశ పర్యటన

శ్రీ స్వర్ణసింగ్‌కూడా వెళ్ళగలరట

న్యూఢిల్లీ, జూన్ 24— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో పాటు విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్‌కూడా విదేశాలు పర్యటిస్తారు.

శ్రీమతి ఇందిరా గాంధి వాల్గు రోజుల పోలియో వ్యాధుల 12వ తేదీన ప్రారంభమౌతుంది. ఇవి కలంబో, బెల్‌గ్రేడ్ నగరాలలో రెండేసి రోజులు గడపగలరని తెలియవస్తున్నది.

వచ్చే వారంలో జెనీవా వెళుతున్న భారత విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ దినేష్ సింగ్ శ్రీమతి ఇందిరా గాంధిని కయిరోలో కలుసుకొంటారు.

పంజాబ్ గవర్నరుగా శ్రీ ఎస్. దర్మవీర్

27 న ప్రమాణ స్వీకారం

చండీగఢ్, జూన్ 24— పంజాబ్ గవర్నరుగా శ్రీ ఎస్. దర్మవీర్ 27వ తేదీ సాయంత్రం ప్రమాణస్వీకారం చేస్తారని నేడిక్కడ తెలియవచ్చింది.

మే నెల 26 వ తేదీన చెలరేగిన సమీపాన జరిగిన హింసా - బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ప్రమాదాలకు సంబంధించి దర్యాప్తు జరిపిన తర్వాత ఆర్థరిని అరెస్టు చేసినట్టు జూన్ 23వ తేదీన పెద్దాంధ్ర జిల్లా పోలీసు ఆఫీసర్ ప్రకటించారు.

జెయిల్ నుంచి పారికి వాల్కాట్, డాంజేలు చేసిన విఫలయత్నం

మద్రాసు, జూన్ 25—

డేనియల్ వాల్కాట్, జీన్ డాంజేలు మద్రాసు సెంట్రల్ జెయిల్‌నుంచి నిన్న సాయంత్రం 3-30 గంటలకు పారిపోవడానికి చేసిన ప్రయత్నం విఫలమైనట్లు మద్రాసు ప్రభుత్వానికి జెయిల్ అధికారులు పంపిన రిపోర్టు తెల్పుతున్నది.

ఈ ఇద్దరి ఖైదీలపై మోపిన కేసు ప్రస్తుతం విచారణలో వున్నది.

విదేశీయులైన ఈ ఇద్దరు ఖైదీలు జెయిల్ గోడను ఎక్కి, దాని ప్రక్కనేవున్న కూలీవది కట్టడీదగ్గ దూకడానికి యత్నిస్తుండగా ఆ సమయంలో కావలి కాస్తున్న నాయక్ పెరుమాల్ వద్దనున్నారు తిరిగి వారివద్ద పనిచేస్తున్నవారిని పిలిపించగలిగినట్టు తెలియవచ్చింది.

(మిగతా 9 వ పేజీలో)

ఇప్పుడే వెలువడింది!
విజయచిత్ర
అదునాతన సినిమా మాస పత్రిక.
★ వర్ణచిత్రాలతో చదివిన అత్మ కథ
★ జమున, ఎల్. విజయలక్ష్మి, భారతి, హైరాబాను, మున్నగు భారత సహజ వర్ణ చిత్రాలు
★ భక్త పోతన స్త్రీలు
★ సి. పుల్లయ్య స్కెచ్
★ 'కాదాగిపోయింది' కథానిక
ఇంకా ప్రత్యేక, చాయా చిత్రాలు, వర్ణ చిత్రాలు ...
విడి కాపీ 75 పైసలు సాలు చందా రూ. 9/-

1966 జూన్ 26 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ అష్టమి
అష్టమి ఉ॥ 5.52 నవమి: తె॥ 4.05
హస్త: సా॥ 5.24
వర్జ్యం: రా॥ 1.11 నుంచి 2.44 వరకు

1966 జూన్ 27 సోమవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ దశమి
దశమి: రా॥ 2.40 చిత్త: సా॥ 4.39
వర్జ్యం: రా॥ 10.08 నుంచి 11.40 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మైసూరు సత్యాగ్రహం

మైసూరులో సత్యాగ్రహం పేరుతో ప్రారంభమైన ఆందోళన దురాగ్రహంగా దిగజారిపోతున్నది. అది ఇంకా కొనసాగితే అత్యంత శోచనీయమైన పరిస్థితులు తీవ్రపడక తప్పదు.

ఇట్టి ఉద్యమాలన్నీ ముందు ప్రశాంతంగానే ప్రారంభమౌతాయి. ఉద్దేశాలు పెచ్చరిల్లడంతో క్రమంగా అవి దౌర్జన్య కాండగా మారిపోవడం సహజంగానే జరుగుతుంది. కేరళలో, పశ్చిమ బెంగాల్‌లో, ఇంకా ఇతర ప్రదేశాలలో వామపక్షాలు సాగించిన ఆందోళనోద్యమాలన్నీ ఈ విధంగానే పరిణమించడం ప్రత్యక్షానుభవమే. అయితే ప్రస్తుతం మైసూరులో సత్యాగ్రహానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ లెజిస్లేటర్లు, తదితరులు ఇలా జరుగుతుందని ముందే ఎందుకు గ్రహించలేదో? ఉద్యమాన్ని ప్రారంభించడం కేలిక, దాన్ని అదుపు చేయడం కష్టమని ఎందుకు గ్రహించలేకపోయారో?

మైసూరులో సరిగా ఇదే విధంగా జరుగుతున్నది. రైళ్లను ఆపివేయడంతో ప్రారంభమైనా, ఇప్పుడది రైళ్లను బూటీ చేయడంగా పరిణమించింది. మరి కొన్నాళ్లు సాగితే రైళ్లను పడగొట్టడంగా మారినా ఆశ్చర్యం లేదు.

ఇంతకు, ఆందోళన కారణం అతి స్వల్పమైనదిగా మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పరిశీలించడానికి దర్యాప్తు సంఘాన్ని నియమించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయం ఈ అలజడికి కారణం. ఇతరత్రా ఏదో బ్రహ్మాండమైన అన్యాయం జరిగిపోతున్నట్టుగా మైసూరు వారు భావించడం, సత్యాగ్రహం మొదలు పెట్టడం, ఒక మంత్రి రాజీనామా ఇవ్వడం వరకు పోవడం అనాలోచితం కాదా?

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం ప్రకారం ఇంకా సరిహద్దు దర్యాప్తు సంఘాన్ని నియమించలేదు; అది ఇంకా ఏ సిఫారసు చేయలేదు; దానిపై కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు; అయినా, ఇంతలోనే ఏదో అక్రమం జరిగినట్టు మైసూరువారు ఆందోళన చెందడం తగునా?

ఒకవేళ దర్యాప్తు సంఘం చేయగల సిఫారసు మైసూరుకు వ్యతిరేకంగానే వుండవచ్చు. అయినా, ఇంతకోసం దేశానికి అనర్థమేమీ నాటిల్లబోవడం లేదుగదా! మైసూరు నుంచి కొన్ని గ్రామాలుగాని, పట్టణాలుగాని మరొక దేశానికి ధారాదత్తం కాబోవడం లేదు గదా? ఎవి పడితే, పోయునేవున్న మహారాష్ట్రకేగదా వెళ్లేది! అయినా, ఏదో పరాయి దేశంతో పోరాటం జరుపుతున్నంత ఆవేశంతో, ఆగ్రహంతో ఉద్యమం సాగించడం ఏమి సమంజసం?

ఏమైనా, మైసూరువారు సాగిస్తున్న ఆందోళన యావత్తు దేశానికే తలవంపులుగా తయారౌతున్నది; స్వాతంత్ర్యం సిద్ధించి ఇరవైయేళ్లు కావస్తున్నా, జాతీయ సమైక్య భావం ఇంకా మనలో పాదుకోలేదని నిరూపిస్తున్నది; "ముందు ఇండియా, తర్వాతనే మైసూరైనా, మహారాష్ట్రమైనా, మరొక రాష్ట్రమైనా!" అన్న జాతీయ దృక్పథం ఇంకా మృగతృష్ణగానే మిగిలిపోయిట్టు రుజువుచేస్తున్నది.

మైసూరులో ఉద్యమ తీవ్రతను గమనించిన తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ విషయమై పునరాలోచన చేయనున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇది తిరిగి ఏ కొత్త పరిణామాలకు దారితీస్తుందో తెలియదు. సరిహద్దు సమస్యను నియమించాలన్న నిర్ణయాన్ని ఇప్పుడు తిరిగి మార్చుకొనడం జరిగితే అది మహారాష్ట్రలో తీవ్ర వ్యతిరేకతకు గురి కావచ్చు. అప్పుడు మరొకసారి పునరాలోచన అధిష్ఠానవర్గం సిద్ధపడుతుందా?

ఈ విధమైన గందరగోళ పరిస్థితి ఏ ఒక్కరికీ సంతృప్తికరంగా వుండజాలదని చేరీ చెప్పనక్కరలేదు. ప్రభుత్వంగాని, ప్రభుత్వ పక్షంగాని ఏ నిర్ణయం తీసుకున్నా, దాన్ని వ్యతిరేకించేవారు ఎప్పుడూ వుంటారు. వ్యతిరేకత తీవ్రతనుబట్టి ఒకసారి జరిగిన నిర్ణయాలను మార్చుకొంటూ పోతే ఏ నిర్ణయం చేయడమైనా సాధ్యంకాదు.

స్థూలమైన భాషా ప్రాతిపదికలపై మైసూరు, మహారాష్ట్రల పునర్నిర్మాణం ఏనాడో జరిగిపోయింది. దాన్ని మహారాష్ట్ర కోరికపై తిరిగి పరిశీలించడానికి నిర్ణయించడమే సమర్థనీయం కాదు; ఇప్పుడు తిరిగి ఈ నిర్ణయాన్ని సయితం తిరగదోడాలని ఆలోచన జరగడం అంతకంటె సమర్థనీయం కాదు.

ప్రధాని ఇందిరాగాంధి త్వరలో మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను, ఇతర నాయకులను సమావేశం చేసి రాజీ కుదర్చడానికి యత్నించవచ్చునని తెలుస్తున్నది. ముఖాముఖి సంభాషణలు జరగడంవల్ల ఇట్టి వివాదాలు ఉభయులకు ఆమోదయోగ్యంగా పరిష్కారం కాగల అవకాశాలుంటాయి. కనుక ఇది ఎంతైనా సమంజసమైన ఆలోచన.

అయితే ఈలోగా జరగవలసింది ఒకటి వున్నది. పరిస్థితులు మరింతగా విషమించక ముందే, ప్రజల ఉద్రేకాలు మరీతగా ముదిరిపోకముందే మైసూరు నాయకులు సత్యాగ్రహాన్ని విరమించడం శ్రేయస్కరం. ప్రశాంతమైన వాతావరణంలో ఈ సమస్యను పరిశీలించి, తగు నిర్ణయానికు రావడానికి వెసులుబాటును కల్పించడం అవసరం.

చైనాలో "సాంస్కృతిక" విప్లవం

చైనా ఈనాడు అట్టడికిట్టు ఉడికిపోతున్న మాట నిజమే. అయితే, అది రాజకీయ సంక్షోభం కాదట. మావో వాస్తవత్వంకోసం జరుగుతున్న కుమ్ములాట కాదట.

ప్రస్తుతం చైనాలో జరుగుతున్నది సాంస్కృతిక విప్లవమట. అది మొత్తం చైనానే కదలించివేస్తున్నదట. తన దేశంలో ప్రారంభమైన సంక్షోభాన్ని ప్రధాని చౌ ఎన్-లై ఈ విధంగా వర్ణిస్తున్నాడు.

ప్రజాస్వామిక దేశాలలో కూడా సాంస్కృతిక విప్లవాలు, పారిశ్రామిక విప్లవాలు జరగకపోవడంలేదు. కాని, అవి శాంతియుతంగా, ప్రజలలో భయాలు దేరిన మానసిక చైతన్యం కారణంగా జరుగుతాయి. చైనా వంటి నియంతృత్వ దేశాలలో అవి పాలక వర్గం అభీష్టానుసారం, దౌర్జన్యయుతంగా జరుగుతాయి.

చైనాలో ఈనాడు మేధావుల నిరిపేత నిర్దాక్షిణ్యంగా సాగిపోతున్నది. వారు దేశం నుంచి తప్పించుకుని పారిపోవడానికి వీలు లేకుండా హాంకాంగ్‌తో రాకపోకల సంబంధాలను కూడా రద్దుచేయడం జరుగుతున్నదట.

కొన్ని వేల యేళ్ళుగా చైనా ప్రజలలో పాదుకొనివున్న పాత భావాలను, పాత సంస్కృతిని, అలవాట్లను, ఆచారాలను నిర్మూలించి ఒక్కసారిగా కొత్తవాటిని ప్రవేశపెట్టడానికి తాము ప్రయత్నిస్తున్నట్టుగా చౌ ఎన్-లై చెప్పుకుంటున్నాడు. అతని దృష్టిలో ఏవి కొత్తభావాలో చెప్పడం కష్టం కాదు. అతడు ప్రవేశపెట్టదలచిన కొత్త సంస్కృతి, కొత్త అలవాట్లు, ఆచారాలు ఎట్టివో ఊహించడం కష్టంకాదు.

చైనాలో వ్యక్తిస్వేచ్ఛకే కాదు, వ్యక్తిగత ప్రయోజనాలకు కూడా స్థానంలేదు; అది పీకింగ్ పాలకుల దృష్టిలో బూర్జువా దుర్గుణం మాత్రమే. ప్రభుత్వం నడుపుతున్న "చైనా యూత్" అనే పత్రిక ఒకసారి వ్రాసినదాన్ని బట్టి "సాహిత్య వ్యాసంగం పార్టీ యంత్రాంగంలో ఒక ఉపకరణం మాత్రమే". అంతేకాదు; దయ, దాక్షిణ్యం, మంచి, మర్యాద, స్నేహం, ప్రేమ—ఇన్నీ బూర్జువా దుర్గుణాలే. వీటి స్థానంలో చైనీస్ పాఠకవర్గం ప్రవేశపెట్టగోరుతున్న కమ్యూనిస్టు సద్గుణాలేమైనా, అని మానవత్వాన్ని మట్టుపెట్టేవే కాగలవనడంలో, ఒక కొత్త దానవ జాతిని తయారుచేయడానికి ఉద్దేశించిన పనన్నట్టు అతిశయోక్తి లేదు.



విశాఖపట్నంలో భారీయెత్తున ఉక్కు ఫ్యాక్టరీని పెట్టగల అవకాశాలు దాదాపు పూజ్యమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పిన తర్వాతకూడా "ఈ విషయంలో మనం నిరాశ చెందవలసిన హేతువు లేదు" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

విజయవాడలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

(! వ పేజీ తరువాయి)

ప్రాంతాలలో నిటికారక వున్నవని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

మిత్రకమిటీ సిఫారసులపై ప్రధాని హామీ

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మడుగునీటి పారుదల పథకం పాయాల కల్పనకు మిత్రకమిటీ చేసిన సిఫారసులను పరిశీలించగలమని ప్రధాని హామీ ఇచ్చారు. మడుగునీటి పారుదల పథకపాయాల కల్పన ముఖ్యమైనదిగా అమె పేర్కొన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధనకు మడుగునీటి పారుదల పథకాలు అవసరమని అధిక ప్రాధాన్యం ఇవ్వగలమని అమె అన్నారు.

"ఉక్కు ఫ్యాక్టరీపై ఇప్పుడు ఏమీ చెప్పజాలను"

ఉక్కు ఫ్యాక్టరీపై ఈ దశలో చెప్పడం కష్టమని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. ఈ ప్రశ్నకు సమాధానం చాలా క్లిష్టపరిస్థితి ఏర్పడినదని అమె అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీవంటి బృహత్తర పథకం అమలుకు అవసరమైనంతగా మనవద్ద నధనం లేదని అమె అన్నారు.

బాగుపడకపోతే చేపట్టినపనంలో ఇప్పటికే అధిక భారాన్ని మోస్తున్న ప్రజలపై మరి తగ్గభారం పడగలదని అమె అన్నారు.

ఉక్కుఫ్యాక్టరీ మనకు అవసరమేనని దాని ని తప్పకుండా నిర్మించుకోవాలని అయితే అది ఎప్పుడు సాధ్యపడుతుంది? అనేదే సమస్యగా తలపడినదని అమె ఈ సందర్భంలో వివరించారు.

ధరల పెరుగుదల నిరోధక చర్యలు

"నేడు ధరల పెరుగుదల దృష్ట్యా కటుతరం నిర్వహణలో నా పోరాటాలు లెందరో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. అర్థిక చక్కటి ఎదురౌతున్నవి. ధరల పెరుగుదల నిరోధానికి పాధ్యమైన దన్యాలన్నింటిని మేము గైకొంటున్నాము" అని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

సుఖవదమైన జీవితం కోసం కృషి జరుగుతున్నదని అమె అన్నారు.

ప్రజలందరు సుఖశాంతులతో జీవించే రోజులు అనతికాలంలో రాగలవని విశ్వసిస్తున్నానని అమె అన్నారు.

ప్రస్తుత పరిస్థితిని త్వరలో అధిగమించగలమనే విశ్వాసాన్ని అమె వ్యక్తపరచారు. జీవనప్రమాణాలు పెంపొందడానికి మరింత కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, సమైక్యంగా స్వార్థ రహిత ఉద్యమంలో పాల్గొనాలని, అప్పుడే పేదరికానికి వ్యతిరేకంగా మనం సాగిస్తున్న సమరంలో విజయం సాధించగలమని అమె అన్నారు.

పేదరికంపై మనం సాగిస్తున్న సమరం స్వాతంత్ర్య ఉద్యమం సాగించినదానికంటె కష్టతరమైనదికాదని, అంత ప్రాధాన్యత గల దిగివున్నదని అమె అన్నారు.

సమైక్యతతో కృషిచేసిన పక్షంలో ఈ సమరంలో కూడా విజయం పొందగలమని అమె అన్నారు. సమరం సాగించడానికి నేడు అనుకూల పరిస్థితి వున్నదని అమె పేర్కొన్నారు.

ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం ఎంతో అభివృద్ధిని సాధించినదని. ఈ పరిస్థితిలో కూడా ఇంకా పేదరికంలో వుండడానికి హేతువు కన్పించడం లేదని ప్రధాని అన్నారు. యువకులు వారిపై ఈ బాధ్యత వున్నదని. ఉన్నత శాస్త్రీయ, సాంకేతిక విద్యనుంచి ఇందుకు కృషిచేయాలని అన్నారు.

దేశసమగ్ర పురోభివృద్ధి సాధనకు కష్టించి పని చేయాలని అమె అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అంతకు పూర్వం ప్రసంగిస్తూ ప్రధానికి హైదరాబాద్, వరంగల్, కడపలలో అఖండ స్వాగతం లభించినదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని, కొన్ని సమస్యలను గురించి హైదరాబాద్‌లో ప్రధానికి వివరించామని. పోలవరం ప్రాజెక్టును త్వరగా నిర్మించవలసిన ఆవశ్యకతను గురించి వరంగల్‌లో వివరించామని ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణా సమస్యలను వివరించి తర్వాత కడపలో కరవు దుర్భిక్షానికి గురి అవుతున్న రాయలసీమ ప్రాంతం గురించి శ్రీమతి ఇందిరా గాంధికి తెలియజేశామని అయన అన్నారు.

తీవ్ర కరవుమైన ప్రాంతంలో రెండున్నరకోట్లమంది ప్రజలు వ్రతిస్తున్నారు. అయితు సంవత్సరాలకు దుర్భిక్షపరిస్థితికి లోనై ఆహార వస్తువులకొరకు గురి అవుతున్నారని అయన అన్నారు.

కేంద్ర పథకం కింద దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయడానికి చేపట్టాలని అంశాలలో సమాన్యమైన ముఖ్యమంత్రులు. ప్రత్యేక కాంగ్రెసు అధ్యక్షుల సిఫారసులను అమలు తెలియచెప్పామని అయన అన్నారు.

నాలుగు, అయిదవ ప్రణాళికలలో ఈ ప్రాంతాల అభివృద్ధికి దర్యాప్తు గైకొనవలసిన అవసరం వున్నదని ప్రధానికి మనవి చేశామని ముఖ్యమంత్రి అన్నారు.

మిత్రకమిటీ సిఫారసులను కేంద్ర అమోదించి, వాటిని అమలుపరచడానికి నిధులను కేటాయించాలని అయన ప్రధానిని అభ్యర్థించారు.

మిత్రకమిటీ సిఫారసులను అమలుజరిపే సమయంలో పారిశ్రామికాభివృద్ధి ఎగుమతులకే అహార ధాన్యాలకు తోడుగా మరిరెండు లక్షల టన్నుల కొరత ప్రాంతాలకు సప్లయి చేయగలమని అయన హామీ ఇచ్చారు.

మిత్రకమిటీ సిఫారసుల అమలుకు 27 కోట్ల రూపాయలు కాగలవని కేంద్ర సిఫారసుచేయడం, విద్యుచ్ఛక్తి కొరతవుందని డాక్టర్ కె. ఎల్. రావు అంటేనాగా ముఖ్యమంత్రి పేర్కొని, దానిలో 20 కోట్లమేరకు కేంద్రం సహాయం చేసినపక్షంలో, మిగిలిన మొత్తాన్ని ఒకటి, రెండు సంవత్సరాలలో ఈ ప్రాంతం గైకొనుట సంతోషంగా భావించగలరని శ్రీబ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రతి సంవత్సరం కేంద్రానికి ఏడు, ఎనిమిది లక్షల టన్నుల ఆహారధాన్యాలను మనం ఇస్తున్నామని, ఈ సంవత్సరంలో దుర్భిక్ష పరిస్థితి వలన 800 కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతిన్నదని, రైతులు పెట్టుబడిగా పెట్టిన 00.70 కోట్లకు తోడుగా ప్రభుత్వానికి కడికోట్లు నష్టం వస్తుందని అయన అన్నారు.

ఆహారపరిస్థితి ఆందోళనకరంగా లేదని, కేంద్రం అదనంగా ఆహార ధాన్యాలు సప్లయి కోరుతున్నదని, బహుశా సాధ్యపడకపోవచ్చునని అయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు సంబంధిత పరిస్థితి ముఖ్యమంత్రి వివరించారు.

"పంజాబ్‌లో అలజడిగా వుంటే ఇక్కడి పంటాయల ధర పెరగడం" వంటివాటికి ప్రజలు అరికట్టాలని అయన అన్నారు.

ధరల పెరుగుదల నిరోధక చర్యలను ప్రజలు గైకొనాలని, పౌరుల ప్రతిపాదన పెరగాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రకటనతో జాతి సుదుపోలి గిరి వచ్చే వాలుగు. అయిదు సంవత్సరాలలో వ్రగతికి పాతింపగలమని అయన అన్నారు.

రాయలసీమ ప్రాంతంలో ప్రజలు అకలు, అలమటలు తింటున్నారని తమ పరిస్థితి వున్నదని అయన అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో వంశపారంపర్య పెత్తనం, రూపాయి విలువ తగ్గింపు గోవాకంటి పెత్తనం, సమస్యలపై చర్చ యాడ జరిగినవని అన్నారు. అమె నాయకత్వానికి జోహార్లు అర్పిస్తారు.

గాంధి సర్వతం సందర్శన

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు గాంధి పర్వతాన్ని సందర్శించారు. అటవీ స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించి గాంధి స్మారక నిధి సంస్థవారు నిర్మిస్తున్నారు.

గాంధి స్మారక చిహ్నం స్థాపనకు ఈ కమిటీ చేసిన కృషిని శ్రీమతి గాంధి ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ గాంధి స్మారకనిధి కార్యదర్శి శ్రీ కోదాటి నారాయణరావు గాంధి పర్వతం అభివృద్ధి పథకాలను వివరించే కరపత్రాన్ని శ్రీమతి ఇందిరా గాంధికి సమర్పించారు.

కేంద్ర ఆరోగ్యశాఖ విద్యుద్వ్యక్తిగత వైద్య మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ స్మారక చిహ్నం వివరాలను ప్రధానికి వివరించారు.

ప్రధానికి మెమొరాండం

శాసనసభ్యులచే మిత్రకమిటీపై

కృష్ణాజిల్లా శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు నేడు ఇక్కడ ప్రధానికి మెమొరాండం సమర్పిస్తూ, మిత్రకమిటీ సిఫారసులను అమోదించాలని, వాటి అమలుకు నాల్గవ ప్రణాళికలో నిధులు కేటాయించాలని అర్థించారు.

మెమొరాండంపై మంత్రులు శ్రీ రాఘవులు, వై. శిరోమణిప్రసాద్, ఎం. అప్పారావు, తిలా వంశీ, వైస్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, కేటి బాపయ్య, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, వనిదేశ్వరరావు, శాసన మండలి సభ్యులు శ్రీమతి రమాణకుమారి, టి. ఎస్. రావు, పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు మున్నగువారు సంతకాలు చేశారు.

లుముంబా యూనివర్సిటీకి ఆంధ్ర అభ్యర్థులు

ప్రధానికి విజ్ఞప్తి

విజయవాడ జూన్ 25—రాష్ట్ర ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో ఇంటర్వ్యూ జరిపారు.

మాస్కోలోని లుముంబా యూనివర్సిటీకి ఆంధ్రప్రదేశ్‌నుంచి ఎక్కువ విద్యార్థుల సంఖ్యలో విద్యార్థులను పంపడం జరగడం లేదని, ఎక్కువమంది విద్యార్థులు రష్యాలో మెడిసిన్, సైన్స్, టెక్నాలజీ చదువుకోవడానికి వస్తున్నారని, రష్యా వెళ్ళే విద్యార్థులకు పాస్‌పోర్టులు, వీసాలు మంజూరు కావడంలో ఎక్కువ జాప్యం జరుగుతున్నదని, ఈ అవస్థను నివారించడానికి తగిన చర్యలు తీసుకొనవలసిందిగా ఈ ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కోరినట్లు కోటేశ్వరరావు తెలిపారు.

ప్రధాని విశాఖపట్నం పయనం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు మధ్యాహ్నం 3.00 గంటలకు ఇక్కడి నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం వెళ్ళారు. ఆమెతోపాటు ముఖ్యమంత్రి కూడా వెళ్ళారు.

"మార్గదర్శకత్వలోపమే రూపాయి విలువ తగ్గింపుకు కారణం" - డాక్టర్ దేశముఖ్ విమర్శ

న్యూఢిల్లీ జూన్ 25—

"రూపాయి విలువ తగ్గింపవలసి వచ్చిన పరిస్థితికి పరిస్థితులెంత మాత్రం కారణం కాదని, సరైన మార్గదర్శకత్వం లేకపోవడమే అందుకు కారణమని" మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ నిన్న ఇక్కడ అన్నారు.

"రూపాయి విలువ తగ్గింపు - ఇండియా ఆర్థికవ్యవస్థ" అనే విషయంపై మాట్లాడుతూ మనం మన శక్తికి మించి జీవితం గడిపామని అయన అన్నారు.

ఇకముందు కూడా మన సాధనసంపత్తిని దృష్టిలో పెట్టుకొని జీవితం గడపాలంటే మనంతట మనం బాధ్యత వహించి తక్కువ ఆధారపడాలని డాక్టర్ దేశ్‌ముఖ్ అన్నారు. ఈ దర్యా మనలను ఎక్కువగా ఆత్మ పరిపూర్ణతవైపు మళ్ళించడంలో పాలు పంచుకోవడానికి మరియు సహాయపడుతుందని అయన అన్నారు.

ప్రభుత్వానికి సామర్థ్యం లోపించిందని అయన అన్నారు. యోజనా వ్యయంలోనుంచి పరిశ్రమలనుంచి, ఇతర రంగాలనుంచి ప్రభుత్వాన్ని నడపడానికి మేధావులను తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలోకి రాజకీయాలు అయన అన్నప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. వంశపారంపర్యంనుంచి ప్రజలను ఎన్నిక చేయకూడదని అయన అన్నారు.

ప్రాథమిక వస్తువుల ఎగుమతులపై ఆధారపడే వర్ధమాన దేశాలలో ఒక దేశం తన రూపాయి విలువ తగ్గించినందువల్ల మిగతా దేశాల ఎగుమతులకు హాని కలుగుతుందని. ఈ విధంగా ఆ దేశాలు తీసుకున్న నిర్ణయం తోపాటు సంపన్న దేశాలు మరికొన్ని సంపన్నం కావలసి వస్తుందని డాక్టర్ దేశ్‌ముఖ్ అన్నారు.

విదేశాలలో రూపాయి విలువ తగ్గింపుకు గురించి జరుగుతున్న చర్చ ప్రభుత్వంమీద ఈ విధంగా తీసుకునేటట్టు వత్తిడి తెస్తుందని అయన అన్నారు. ప్రభుత్వ గమనిక పరిణామం తీసుకొని ఉన్నట్టయితే అది పరిణామమని అయన అన్నారు.

ఇండియా తన శక్తికి మించిన ప్రణాళికలను గురించి ఆలోచించుకున్నందువల్ల ప్రపంచం రూపాయి విలువ తగ్గింపు గురించి మాట్లాడిందని డాక్టర్ దేశ్‌ముఖ్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పెరిగిపోవడంవల్ల విదేశ సహాయాన్ని ప్రోత్సహించడం ఏకపక్షంగా చర్య అని అన్నారు.

ప్రపంచ బ్యాంకు, ఇతర సంస్థలు మానెటరీ ఫండు, ఎయిడ్ ఏజన్సీలు లాంటి సంస్థల నత్తిరి ఒక్కటి రూపాయి విలువ తగ్గింపుకు కారణమే తప్ప మాత్రం కాదని. అదొక ప్రపంచం అని పాయమే అని అయన అన్నప్పుడు రూపాయి విలువ తగ్గింపుకు తప్పదని అయన అన్నారు.

బొకారో ఫ్యాక్టరీ సమస్య

రష్యన్‌లతో చర్చలకై భారత ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, జూన్ 25—ఇండియా ప్రభుత్వం ఇనుము, ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. జాఫా నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నిన్న ఇక్కడినుంచి బయలుదేరి మాస్కోకు వెళ్ళింది.

ఈ ప్రతినిధివర్గం రష్యన్‌లతో బొకారో ప్రాజెక్టు వ్యయాన్ని తగ్గించే విషయాన్ని గురించి చర్చిస్తుంది.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణ వ్యయాన్ని తగ్గించే విషయమై ఇండియా ప్రభుత్వానికి సలహాదారుగా వున్న దస్తూర్ కంపెనీవారు కొన్ని ప్రతిపాదనలు చేశారు. వాటిని పరిశీలించడానికి బొకారో ఫ్యాక్టరీ నమూనాను తయారుచేసిన బోచెమెట్ సంస్థకు పంపించారు.

ఇండియా చే పాకిస్తాన్‌కు 127 విరసనలు

న్యూఢిల్లీ, జూన్ 25— తాష్కెంట్ ఒప్పందం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు పాకిస్తానుకు ఇండియా 127 విరసనలు తెలిపినట్లు నిన్న ఇక్కడి అధికార వర్గాలు పేర్కొన్నాయి.

అవి పరిహరించు అతిక్రమణలకు, తాష్కెంట్ ఒప్పందం తత్వ చదనలకు సంబంధించినవని అయిన వివరించాయి.

తాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు ఇండియాకు పాకిస్తాన్ 71 విరసనలను పంపగా, విశ్వాసం పరస్పరాలను గౌరవించే అంశాలని పాకిస్తాన్ సేవనల్ అనెక్స్‌లో చేసిన ప్రతిపాదనను తన దృష్టికి తీసుకొనిరాగా అధికార ప్రతినిధి ఈ సంగతులన్నిటిని తెలిపారు.

పాకిస్తాన్ ఇండియాకు ఇప్పటివరకు 21 సమాధానాలు మాత్రమే పంపిందని అయన అన్నారు.

కాశ్మీర్ సమస్య

చర్చించాలని భద్రతామండలిని పాకిస్తాన్ కోరగలదట

న్యూఢిల్లీ జూన్ 25— కాశ్మీర్ సమస్యపై చర్చ చరపాలని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిని పాకిస్తాన్ త్వరలో కోరవచ్చునని పాకిస్తాన్ ప్రధాన్యంలో కాశ్మీర్ వ్యవహారాల మంత్రి శ్రీ అలీ అస్గర్ మెమన్ రాజధానిలో చెప్పారు.

కదలిన పెకైంబర్‌లో భద్రతామండలిని తీర్మానం దృష్ట్యా ఇలా చర్చించాలని తాము కోరదలచినట్టు అయన తెలిపాడు.

పాకిస్తాన్ శాంతినే కోరుకున్నదని, ఇండియాతో తన సమస్యలన్నింటిని గౌరవప్రదంగాను, సామరస్యపూర్వకంగాను పరిష్కరించుకోవాలని కోరదలచినట్టు అలీ అస్గర్ చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

అయితే కాశ్మీర్ సమస్యపై "అర్థవంతమైన" చర్చలు జరపడానికి ఇండియా విరక్తిని చూపే భద్రతాసంఘం తన తీర్మానాన్ని అమలుజరపాలని పాకిస్తాన్ అడగవచ్చునని అయన అన్నారు.

పరిశీలన ఓటింగ్ ప్రాతిపదికపై కాశ్మీర్‌లో మూడుసార్లు జరిగిన ఎన్నికలు జరిగినప్పుడు విషయాన్ని అలీఅస్గర్ ప్రస్తావించకుండా కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారపు హక్కు వుండాలన్న పాకిస్తాన్ వాదాన్ని ఏకరువుపెట్టారు.

కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం హక్కు ఇవ్వకపోతే కాశ్మీర్ కోసమే పాకిస్తాన్ బంధపడ్డానే వుండగలదని అయన అన్నారు.

పాక్—చైనా స్నేహ సంబంధాలు

కొనసాగగలవని మహమ్మద్ జఫార్ ప్రకటన

రావల్పిండి, జూన్ 25— పీకింగ్‌నుంచి ఎలాటి ప్రమాదం వస్తుందనగలదన్న భయం పాకిస్తాన్‌కు లేదని, చైనాతో అది స్నేహ సంబంధాలనే కొనసాగించగలదని పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి పద్యుద్ మహమ్మద్ జఫార్ నిన్న సేనెట్ అసెంబ్లీలో చెప్పారు.

త్వరలో చైనా ప్రధాని చౌ ఎన్-లై పాకిస్తాన్‌ను సందర్శించడాన్ని గురించి జఫార్ నిన్న తొలిసారి అధికార ప్రకటన చేశారు.

అమెరికా ఒత్తిడికి లోనై పాకిస్తాన్ వైఖరిని మార్చుకుంటున్నదని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలకు కూడా అయన సమాధానం చెప్పారు.

భుట్టో స్థానాన్ని జఫార్ విదేశాంగ మంత్రి పదవుపైన ఒక్కడ అక్కడివారు వారంటున్నారు. భుట్టో ప్రస్తుతం ఆరోగ్య కారణాల రీత్యా వున్నారు. అయన శాఖను జఫార్ అధ్యక్షుడు నిర్వహిస్తున్నాడు.

జఫార్ నిన్నటి ప్రసంగంలో రేపు బుధవారం నుంచి చౌ ఎన్-లై పాకిస్తాన్‌లో పర్యటించడాన్ని బట్టి పాక్ విదేశాంగ విధానం మారలేదని స్పష్టమవుతున్నదన్నారు.

ఆంధ్రజ్యోతి

ఆదివారం అనుబంధం

రూపాయి విలువ ఎందుకు తగ్గింది?

భారతదేశం రూపాయి విలువ పరిస్థితి ఆశ్చర్యంగా జరిగిపోయింది కాదు. కాని, రూపాయి విలువ తగ్గి పోవుచుంది అని భావిస్తున్న వారికి ఇది ఆశ్చర్యంగా ప్రకటించిన తో దేశ ఆర్థిక పరిస్థితి అయోమయ మవుతుందేమోనని ఆందోళన కలుగుతున్నది. ఇది, లెక్కన సంవత్సరం కాలపు ప్రవాహంగా ప్రతిపక్షాలు, వాటి నాయకులు వైఖరి దృష్ట్యా ఈ విషయమై తీవ్రమైన చర్చ జరిగి, ఈ పరిణామానికి రాజకీయ కారణాలను ఆపాదించడానికి వెనుకాడడంలేదు.

విదేశాలకు, దేశ రక్షణ శత్రువు బాగా పెట్టుతున్నారని కొందరంటే అమెరికాకు స్వాతంత్ర్యాన్ని అమ్మివేసి తాకట్టు పెడుతున్నారని మరికొందరు ఆరోపిస్తున్నారు. పెరుగుతున్న ధరలను ఈ పరిణామం మరింత పెంచి, పరిశ్రమ కొరతను అధిగమించేసి వస్తువులను అధికం చేస్తుందన్న భయాన్నే పేద ప్రజలలో వ్యాపింపజేస్తున్నారు.

కాపున రూపాయి విలువ తగ్గి పు విషయంలో గర్భితమైన చిక్కులను ఈ వ్యాసములో చర్చించడానికి ప్రయత్నిద్దాము.

నష్టాలు

రూపాయి విలువ తగ్గించడం వల్ల తక్షణం కనిపించే నష్టం. విదేశీ అప్పులు 2800 కోట్ల రూపాయలమంది 4400 కోట్లకు పెరిగాయి, వాటి గడువు ప్రణాళికకు కాపు

శ్రీ
జి. సి. కొండయ్య
ఎం. ఎల్. ఎ.

నిన విదేశీ నిల్వలు 4 వేల కోట్ల రూపాయలనుంచి 63.0 కోట్లకు పెరగకుండా, ఎగుమతుల ద్వారా వస్తున్న విదేశీ నగదు 850 కోట్ల నుంచి 640 కోట్లకు పడిపోతుంది.

పై అంశాలను చూచినప్పుడు రూపాయి విలువ తగ్గించడంద్వారా లాభం కన్నా నష్టమే కలిగిస్తుందికదా మరి ఎందుకు గమ్మ ఏర్పడ్డాయి అనే ప్రశ్న కలదు ఈ మార్పువల్ల అర్థరహితంగా పెరిగిన ఖర్చులు తగ్గి పోయి రూపాయి విలువ పెరగడానికి లేక పోయినా పోతుందనే అభిప్రాయం ప్రజలలో వున్నది. కాకపోతే రూపాయి అంతర్జాతీయ మార్కెటులో కనిష్ఠ స్థాయికి పడిపోవడం కలిగించిన ఆందోళన తగ్గి పోయి, ఈ పరిణామం ఆర్థికపరంగా ఎంతో మేలు కలిగించగలదని ఆశించడం జరుగుతుంది.

ధరల పెరుగుదల

ఇ కాలంలో 100 నుంచి 178 శాతం వరకు ధరలు పెరిగినట్టు ప్రభుత్వం లెక్కలు చెప్పుతున్నాయి. ఇప్పటి పరిస్థితిలో పడిన రూపాయి విలువను ఇంతకన్నా పడిపోకుండా కాపాడుకోవాలంటే పెద్దస్థాయిలో ఉత్పత్తిని పెంచాలి. ఉత్పత్తి సరిగా సరిపడేంత పెంచడానికి కావలసిన పెట్టుబడి దేశంలో లేకపోవడం దీనికి కారణమైన దిగుమతులు విస్తృతంగా జరగాలి కూడా. దీనికి తగినంత విదేశ ద్రవ్యం కావాలి. విదేశ ద్రవ్యం పరిగా కావాలంటే, ఎగుమతులు పెద్దస్థాయిలో పెంచవలసి వుంది. కాని మన రూపాయి విలువ పడిపోయింది కాబట్టి అంతర్జాతీయ ద్రవ్యం దానితో మార్పుకు యిష్టపడని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఎగుమతులు పెంచడానికి ధరలకన్నా అంతర్జాతీయ మార్కెట్లు ధరలు తక్కువ కావడంతో పోటీలో మన సరుకులకు గిరాకీ లేకపోయింది. కాపున యితర దేశాలకు ఎగుమతి అవుతున్న వంటదారు, కాఫీ, జనపనార, కొన్నిరకాల యంత్రాలు మగిని దేశంలో ఉత్పత్తి చేయడానికి అయ్యేఖర్చులు అధికంగా వున్నాయి. కాపున ఈ సరకులు అంతర్జాతీయ మార్కెట్టులో అమ్ముడు పోవడానికి ధరలను తగ్గించవలసి వస్తుంది. తగ్గించకపోతే కొనడం లేదు. కొనకుంటే దేశానికి అత్యవసరమైన విదేశ ద్రవ్యం లభించదు.

కనుక ప్రభుత్వం ఈ సరకుల ఎగుమతిలో విదేశీ మార్కెట్టు రేట్లకు తగ్గించే విధిగా స్థానాన్ని ప్రభుత్వం స్వీకరించి ఇచ్చి ఎగుమతి చేయిస్తున్నది. దీనివల్ల పారిశ్రామికోత్పత్తి రూపాయి విలువ పడిపోయినప్పటికన్నా వస్తున్నది. ఇక అవసరమైన దిగుమతులకు చాలినంత విదేశద్రవ్యం లేకపోవడం రూపాయిని అర్థపెట్టడమనుకుంటే రూపాయి విదేశాలలో ఉనికి పడిపోయి, దిగుమతులకు చెల్లించవలసిన పెట్టుబడి పెరగడం తప్పదు. ఇప్పటికే దిగుమతులు విస్తృతంగా జరగాలి కూడా. దీనికి తగినంత విదేశ ద్రవ్యం కావాలి. విదేశ ద్రవ్యం పరిగా కావాలంటే, ఎగుమతులు పెద్దస్థాయిలో పెంచవలసి వుంది. కాని మన రూపాయి విలువ పడిపోయింది కాబట్టి అంతర్జాతీయ ద్రవ్యం దానితో మార్పుకు యిష్టపడని పరిస్థితి ఏర్పడింది. కనుక దేశంలో సక్రమ తయారీ మన ఎగుమతి దరలన్నా అంతర్జాతీయ మార్కెట్టు ధరలు తక్కువ కావడంతో పోటీలో మన సరకులకు గిరాకీ లేకపోయింది. కాపున యితర దేశాలకు ఎగుమతి అవుతున్న వంటదారు, కాఫీ, జనపనార, కొన్నిరకాల యంత్రాలు మగిని దేశంలో ఉత్పత్తి చేయడానికి అయ్యేఖర్చులు అధికంగా వున్నాయి. కాపున ఈ సరకులు అంతర్జాతీయ మార్కెట్టులో అమ్ముడు పోవడానికి ధరలను తగ్గించవలసి వస్తే దేశానికి నష్టం. అనగా అవసరాలకు తగినంత ఆదాయాన్ని అందే ఉత్పత్తిని చెయ్యలేకపోయాము.

1950-51 నివరకు తరువాతి ఆదాయం 214 రూపాయలుంటే మూడవ ప్రణాళిక నాటికి 312 రూపాయలకు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 216 నుంచి 319 రూపాయలకు పెరిగింది. కాని, పెరిగిన ధరలతో పడిపోయిన రూపాయి విలువతో పై అభివృద్ధిని లోపించినట్టుగా పరిస్థితి పేలవంగా కనిపించేటట్టు ఆశ్చర్యంలేదు.

ధరల పెరుగుదల

ఇ కాలంలో 100 నుంచి 178 శాతం వరకు ధరలు పెరిగినట్టు ప్రభుత్వం లెక్కలు చెప్పుతున్నాయి. ఇప్పటి పరిస్థితిలో పడిన రూపాయి విలువను ఇంతకన్నా పడిపోకుండా కాపాడుకోవాలంటే పెద్దస్థాయిలో ఉత్పత్తిని పెంచాలి. ఉత్పత్తి సరిగా సరిపడేంత పెంచడానికి కావలసిన పెట్టుబడి దేశంలో లేకపోవడం కీలకమైన

ఆటలో, పాటలో కొత్త మెరుగులు దిద్దిన

కాళహస్తి నాట్య సంప్రదాయం

కాళహస్తి నృత్య సంప్రదాయం, గురువుల గురించి చెప్పేముందుగా నేటి ఆంధ్రదేశంలోని నృత్యకళ గురించి చర్చించడం కొంత అవసరం.

ప్రస్తుత కాలపు ఆంధ్రదేశ లోని నృత్య కళ విషయగ్రహణ పీఠికగా వున్నదనగా "ఏనుగు-వలుగురు గుడ్డివారి" కథను జ్ఞప్తికి తెస్తున్నది. భారతదేశం ఏ ప్రాంతాలవారైనా వరే వ్రాయనేర్చినవారి ఒక్కడు అక్షరం నృత్యకళను గురించి వ్రాస్తున్నారు. మాట్లాడ కలిగిన ప్రతివ్యక్తి ఆంధ్ర నృత్యాన్ని గురించి ప్రవచిస్తున్నారు. లోతు లేని ఈ ప్రవచనాలు. విషయ పరిజ్ఞానలేని వ్రాతలు మన కళకు మేలు కంటె కీడునే ఎక్కువగా చేస్తాయి. మన కళ గురించి వ్రాసే వారి విజ్ఞానం ఎంతవరకు వుందంటే కొనీ నెలలక్రిందట ఇంగ్లీషు తెలిసిన ఒక వ్యక్తికి మతి-ఆమె కూచిపూడి కళ పర్యవేక్షించిందట కూచిపూడి భాగవత కళను గురించి వ్రాస్తూ, ఆంధ్రదేశపు దేవదాసీలు కూచిపూడి వారి వద్ద నాట్యం అభ్యసించారన్న రోరణితో వ్రాశారు.

దేవదాసీలు, కూచిపూడి అనాథ్యుడు వారి నాట్యం నేర్చుట, వారి వంటలు గట్టవరే వారిని ఆదించుట, నేటి కాలంలో

శ్రీ

నటరాజ రామకృష్ణ

యిందు వింత ఏమీ కనపించకపోయినా ప్రాచీన కాలంలో యిట్టివి దీపించారని వినయాలు.

అసలు కూచిపూడి కళ ఏమిటో అది ఎందుకు వుట్టిందో అ కళ ప్రయోజనం-ఆ కళోపాసకుల ఆదర్శం?

ఇవన్నీ మనం ఆలోచిస్తే, అ విధమైన కొన్ని విషయాలు వ్రాయడంవల్ల మన కళకు ఎంతటి అపచారం జరుగుతుందో తెలుసుకోగలం. రవయితలు మన కళల గురించి దుష్ప్రచారం చేస్తున్నారని కాదు నా బాధ. ప్రాయం. వారు ఎదో మనకళకు సేవచేయాలన్న వుత్సాహంతో తొందరలో పంపొద్దు పితకలాడ సేకరించకపోవుటచే ఈ పొరపాట్లు జరుగుతున్నవని నా భావం.

భరతనాట్యం ఎవరిది?

మరికొందరు "భరతనాట్యం" దేవదాసీల విద్య, తమిళ దేశానిది ప్రచారం చేస్తారు. ఈ కాలంలో భరతనాట్యమని పిలువబడే "దాసియట్ట"-కేవదాసీల విద్యాస్వరూపమెట్టిదో దేవదాసీలే ప్రత్యేక తెగ తమిళనాడులో వుందా? లేక వారు ఆంధ్రులా?

అలరింపు, జతిస్వరం, పదం, పద వర్ణము, పదము, జావళీ—

ఈ మాటలలో ఒక్కదానికైనా తమిళ ఉత్పత్తి వుందా. వీటివి తెలిసినంతే పిల్లి బాదవలోని వత్యం బయటపడుతుంది.

రాజ రరభోజ కాలంలో చిన్న య్య, పెద్దన్నయ్య, పదినేడు, శివానందం, అనే నలుగురు సోదరులు ఈ భరతనాట్యం, కర్నాటి ఆటను రూపొందించారంటారు. వారికి ముందు ఆస్థానాలలో కేళికలేవా? వారు నూతనంగా ఈ సంప్రదాయాన్ని సృష్టించారా. లేక శతాబ్దాల తరబడి ప్రచారంలో వున్న సంప్రదాయానికి మెరుగుదిద్దారా?

మహారాష్ట్ర రాజులకు ముందూ తంజావూరు నేలిన విజయరామరాజు, రఘునాథనాయకుల కాలంలో అనేక నాట్యరీతులు అక్కడ వెలిసినవి గదా! శరభోజీ, కృష్ణాజీ, మధురవాణి మొదలైనవారు ఎందరో నర్తకీమణులు నర్తనమాదిరి కదా! వారి విద్యాప్రదర్శనమెట్టిది?

ఆంధ్రలోని ఇతర ప్రాచీన సంస్థానములు, కార్వేటినగరం, కాళహస్తి, వేంకటగిరి, బొబ్బిలి, విజయనగరం, పెద్దాపురం మొదలైన ఆస్థానాలలో ప్రదర్శించిన కర్నాటి ఆట పరిశోధించిన-భరతనాట్యం స్వరూప విరూపణ, సంప్రదాయవృద్ధి, ప్రదర్శన తీరు తెలుస్తుంది.

చాలమంది విద్యాధికులు కర్నాటి ఆటను గురించి ప్రవంగిస్తూ, భరతుని నాట్యశాస్త్రం గురించి చెబుతారు. కర్నాటి ఆటకు నాట్యశాస్త్రానికీగల సంబంధమేమిటో మనం వద్దే హస్తాలకు అంగరీ హస్తములకు గల తేడా లేమిటో? ఎంత వరకు మనం ఆ శాస్త్రాన్ని అనుసరిస్తున్నాం? ఏ ఏ భాగాలలో భరత నాట్యమనే పేరుతో చేసే ఏకపాత్ర నృత్యాలో భరతుని నర్తించిన నాట్య కళకు ఎంత దగ్గర సంబంధముందో? ఇవన్నీ పరిశోధకులు ఆలోచించవలసిన విషయాలు.

నేటి కాలంలో మన విద్యకు ఎక్కడ హాని కలుగుతుందో దేని వ్యాకరణ చేరీతో సంప్రదాయం కిన్న తెలియకుండాపోవుట, సంప్రదాయపు విద్య నాశనమైపోవుట, ఈ తెలియని వారు ఆడుచుగుట.

నిన్న మొన్నటి వరకూ ఆంధ్రలో శాస్త్రీయ నృత్యంలేదని ప్రచారం జరిగింది. ఇప్పుడు నృత్యానికి తరువాత మన కళల అభివృద్ధికి యువకులు పాటుపడి మన విద్యాప్రదర్శనాన్ని చేస్తున్నారు. ఇది గర్వాభిమానం అందరికీ తెలియవ విషయమే. ఇట్టి తరుణంలో మన కళల సంపూర్ణ స్వరూపం ప్రతి ఒక్కరూ తెలిసికొనుట చాలా అవసరం. మన కళాస్వరూపానికి చాలా ముఖ్యం.

కనకనే కాళహస్తి ఆచార్యుల గురించి ప్రత్యేకంగా వ్రాస్తున్నాను.

కాళహస్తినాథుడు నాకు భరతనాట్య గురువులు వారి సంప్రదాయం సంపూర్ణంగా నాకు తెలుసును. కాళహస్తి ప్రాచీన సంస్థానమేగాక పవిత్రపుణ్యక్షేత్రం. అందరకు ఇక్కడ-కాళహస్తీశ్వరాలయంలో దేవదాసీ ఆదరక నృత్యం. రాజస్థానాలలో కర్నాటి నాట్యం రెండూ సంపూర్ణంగా అభివృద్ధి చెందినవి. ఇట్టి స్థలాలు మన దేశంలో మరి అరుదు. కడప జిల్లాలోని జంగాలపల్లి మరి జంగం భాగవతులు వచ్చి ఈ ప్రాంతాలలో వీధి ఆటకాలు నడిచేవారు.

మన దేశంలో స్త్రీలు చేసే నాట్యం రెండు విధాలుగా వుంది. విష్ణు, శివ, దేవి అలాగే పూజాసమయాలలో స్వామి సన్నిధిని ప్రదర్శించే నృత్యాలు. (వీటినే ఒరిసా, కేరళ, కవసంధి అని కూడా పిలుస్తారు). రాత్రి పూట దేవతలను విప్రవస్థ, ఏమ్మట అలయం చుట్టూ తిరుగుతూ ప్రదర్శించే "ప్రహరి" నృత్యాలు. ఉదయం మేల్కొలుపు మొదలు రాత్రి పవళింపుసేవ వరకూ జరిగే షోడశోపచారాలలో నృత్యగానాలు ఇవన్నీ బహిరంగతికి చెందినట్టివి. ఇవి పూర్వం ఆలయాలలో మాత్రం ప్రదర్శించేవారు. అవి కూడా దేవదాసీల మాత్రం చేసేవారు. ఇతరులకు ఈవిద్యతో సంబంధం లేదు.

దేవుని కళ్యాణ మంటపంకద్ద కొలువు తీరినప్పుడు ప్రదర్శించే "శేకర", రాజుల ఆస్థానంలో ప్రదర్శించే కర్నాటి నాట్యం ఇవి రెండవ తరగతికి చెందినవి.

ఇవన్నీ ప్రత్యేక కళాంశాలు. ఇందుకుగాను ప్రత్యేక జతులు, అడవుల విన్యాసం, తీరికలు వుంటాయి. నృత్త, నృత్య అభినయాలు ఈ విద్యలో ప్రదర్శింపబడేవి.

ఏది భరతనాట్యం?

ఈ నర్తకీమణుల ఆటయే, భరత నాట్యమని పిలువబడుతూవచ్చింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొందరు వట్టి వరాండ్రు తప్ప ఈ కళాకారులు లెవ్వరు భాగవత విద్య ప్రదర్శించరు. భామాకలాపం, గొల్లకలాపం, యక్షగానం ఆడుచూ వీరి విద్యగాదు. కర్నాటి ఆటయే వీరి ముఖ్యవిద్య. వీరు కూడా దక్షిణాదివారి వలె అలరింపులు, జావళీలు, పదాలు, తిల్లానలు, శ్లోకాలకు నృత్త, నృత్యాభినయాలు ప్రదర్శిస్తారు. అంతేగాక, కొన్ని ప్రాంతాలవారు జక్కిణి, దరువులు, పద దరువులు, అర్థాశ్లోకములు, ప్రదర్శనలు మొదలైన వాటిని కూడా ఆడుచుకద్దు.

వీరి అడవుసామి, జతిక్కుబాట్లు, తీరికలు కూచిపూడి బాణీ లేవుంటుంది. కూచిపూడి భాగవత విద్యగనుక అందరి దరువులు ఆడుకు తగిన విధాన అభినయాలు వుంటుంది కాని, అన్నింటికీ మూలాధారం ఒక్కటే శాస్త్రం గనుక మాస్త్రులన్నా పోటీలకొస్తే గాని రెండు సంప్రదాయాలొస్తాయి గదు.

తూర్పు వచ్చిన గోదావరిజిల్లాలో కొందరు నాయకురాండ్రు భామాకలాపం, గొల్లకలాపం ఆడుతారు. వారి ఆటకు కూచిపూడి బాణీ దాలా లేవు. వారి విద్య భాగవత కళలో వున్నప్పటికి ఆటలవరకు కర్నాటి వద్దనే పోలి వుంటుంది.

అనాదిగా ఈవిధాన భగవతం ఆట కర్నాటి నాట్యం రెండూ వేరువేరు కాలంగా వృద్ధి చెందినవి. ఇటీవల అనగా గత రెండు మూడు దశాబ్దాల క్రిందట మాత్రం ఇవి కొద్దిమంది వట్టువాండ్రకు కూచిపూడి ఆచార్యులు అర్థికకారణంవల్ల విద్యనేర్పారు.

అదీగా కూచిపూడికళను హైందవతం, సంస్కృతి ప్రచారానికి ఒక సాధనంగా అభివృద్ధి యోగి పిద్దేంద్రులవారు రూపొందించి బ్రాహ్మణులకే అభ్యసింపజేశారు. వారి ముఖ్యవృత్తి భాగవతకథల నృత్య నాటకాలుగా ఆడుకూ, పామర, ప్రజానీకంలో మతచైతన్యం కలిగించుట, వారు ప్రచారం కొరకు ఊరూరు తిరుగుచు గానం చేస్తూ ప్రజలను వారి వేషంలో అనేకయిన్నూరుకు దారి తీస్తుంది. అంతేగాక పురుషులే స్త్రీ పాత్రలకూడా వేసేవారు. ఇట్టి నాట్య శైలముని భారతదేశమంతటా వున్నాయి. ఏ నాట్యమేళం చూచినదంలోను మనకు స్త్రీలు కనిపించరు. పురుషులే స్త్రీ పాత్రలు ధరించుదురు. పురుషులే ఈ నాట్యాన్ని అభ్యసిస్తున్నారు. వారి శరీర సౌష్ఠవానికి తగిన ఆకర్షణ విన్యాసం, జతి కట్టుబాట్లు ఏర్పరచి విజయ మార్గం ఒక సంప్రదాయం నేర్పారు. అదియే కూచిపూడి బాణీ. కూచిపూడి ఆట, కర్నాటి ఆట రెండు ఒకే దేశంలోని కళలగుటచే కొంత టిలో పోలికలుండుట సహజం కాని సంప్రదాయాలు మాత్రం వేరు. దరువులు అట, కందార్థం, పిసార్థం. ద్విగుణార్థం అడవు భావాలలోవుంది కాని కర్నాటి ఆటలో లేదు. వారి కథలు నృత్య నాటకాలు కూడా అడవుతారు, పాత్రోచితంగా అరువులు గూర్చుట, జతులను, అంగవిన్యాసాల నేర్పరచుట భాగవత విద్యలో వుంది. కర్నాటి ఆటలో శృంగారరస మొక్కటే ప్రాధాన్యత వహించును. తక్కినవి ఉపరసాలు. పదాలు విన్యాసాలుగా మాత్రం వస్తాయి. భాగవత విద్యలో నవరసములు అభినయం జరిపించవలసి వుండును. భాగవతంలో ప్రత్యేకంగా వర్తకులు పదములు శ్లోకములు అభినయించితే తప్ప, కర్నాటి ఆటలో వున్నంత వరకూ విద్యాసం అవసరం లేదు ఇలా ఎన్నో భేదాలున్నాయి. రెండు దాదీ. జతుక రెండూ ఒకటే జతుకం రెండు విద్యలకు అవసరం అయినప్పటికీ అవుతుంది. ఈ రెండు భరత విద్యలు రెండు శాఖలుగా పేర్కొనవచ్చు.

కూచిపూడి గ్రామగత తూర్పు ప్రాంతంలో అనగా శ్రీకాకుళం, విశాఖ మొదలైన జిల్లాలలోను, రాయలసీమలో అంగళ్ళలో మొదలైన ప్రాంతాలలో అనేకమంది భామకలాపం యక్షగానాల వారు నాట్య బృందాల వారున్నారు. వీరి ఆటకు, కూచిపూడి ఆటకు సంబంధం లేదు. వీరి ఆటలో పాట ప్రాముఖ్యత వహిస్తుంది. అభినయం, జతవహాము తక్కువ. వీరు ప్రదర్శించే కలాపాలు కొంతవరకు విద్దేంద్రులవారివి. కొంత ఆ ప్రాంతపు కవులు వ్రాసినవి. "కూచిపూడి" వారి కళలో కొంత వనిత కూర్చబడింది కాని తూర్పు భాగవతులు ప్రాచీనమైన బాణీలోనే ఆటపాటలు అభ్యసిస్తున్నారు. ప్రదర్శిస్తున్నారు ఇంతవరకు ఆంధ్రదేశంలో ప్రచారంలో వున్న భరతనాట్యం, భాగవతకళను గురించి చర్చించాను.

"తొ క్కా ట ం"

కాళహస్తి గురువుల నాట్యశిక్షణ గురించి తెలుపుదాను. అందయ విద్య మినహాయిస్తే ఇ చుమించు ఆంధ్రదేశంలో నాట్య శిక్షణ అంతా ఈ విధంగానే జరిగివుంటుంది.

గురువుగారి శిష్యులు చేరిన వెంటనే ప్రథమంలో "తొక్కాటం"తో శిక్షణ ప్రారంభిస్తారు. తొక్కాట మనగా వర్తకి కరిగాన్ని ప్రత్యేకంగా వనమూరికలతో తయారు చేయబడిన కైలంతో వర్ధించి అంగ ప్రత్యంగాలు మనకు కావలసినరీతిన స్వాధీనంలోకి తేసుకుని తోకలపి సామంజేయిస్తారు. సామంలోమొగ్గుట బస్కీలు, హస్త పాదములు కదిపి రకరకాలుగా మలచుట, మరుచుట, గాలిలో త్రిమూలం తిప్పుట మొదలైన పనులు చెప్పబడుతుంది. ఇవన్నీ ముగియునప్పటికి విద్యార్థి శరీరం మైనం ముద్దలా తయారవుతుంది. మనకు కావలసినరీతిని దాన్ని మలచవచ్చును. ఈ భాగం దక్షిణాదివారు మాబేశారు. అందువల్లనే వారి అలరిపులాలిత్యం తగ్గుకున్నది. స్త్రీకుదవలసిన సౌకుమార్యం వారి విద్యలో లోపిస్తుంది.

తొక్కాటం ముగిసిన తరువాత, అదవ సామి చెబుతారు ఆ సమయంలోనే అభినయ దర్పణంగాని భరతార్థవంగాని. భరత పారవంగ్రహంగాని కంఠస్థంచేయించి అందరి శ్లోకాలకు అర్థాలు, హస్తములు పట్టు తీరులు, ప్రయోగ విన్యాసాలు నేర్పుతారు. అసురం, ఆంధ్రనామసంగ్రహం కూడా చెప్పబడుతుంది. సంస్కృతాంధ్రాలలో పాండిత్యం సంపాదించాలన్న కోర్కెగల వారు వందకొద్దాలవరకు చెప్పించుకొనడంకద్దు.

అదవసామి, దృష్టి, గీతాభేదాలు, హస్తాలు పూర్తిగా నేర్పిన తరువాత అదవులు నేర్పుతారు. వీటికి వృత్తిహస్తాలు నేర్పబడును. ఈ అభ్యాసం ముగిసిన పిదప పల్లవులకు పదవర్ణములు నేర్పబడును. ఆ తరువాత చిన్న చిన్న గీతాలు, పదములు, జావళీలు, తిల్లానలు, శ్లోకాలు, దరువులు, జక్కిణి, వలంజాలు, జావళీలు, శ్లోకాలు, దరువులు, గీతములు, అష్టపదులు, ఇలా ఒక్కటేమిటి కర్ణాటక సంగీత భరతశాస్త్ర గీతాలేగాక, హిందుస్థానీ జావళీలు కూడా నేర్పుతారు. అమెకు ఒక పద గీత సాగరం మంత్రశక్తిగలదిగా మలచి చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఇటీవలి ఆమె అదృష్ట జీవితం సంప్రదాయగౌరవం, విద్యాగౌరవం కల్పనానికి నిరంతరం కృషిసల్పేది దేవదాసీలు నేర్చుకున్నవారు కళాకారులు నృత్య పూజ మానివేయలేదు. వారు ఆమె మాత్రం ప్రతిత్యం గుడికి వెళ్ళి సేవలో పాల్గొనేవారు. ఒకసారి ఎవరో అడ్డు తగిలి వెళ్ళగా "నేను దేవదాసీగా జన్మించాను. భగవంతుని నృత్య గీతాలతో అర్చించని జన్మరాదు" అని



గౌతమబుద్ధుడు. హాంబర్గ్‌లో జరుగుతున్న భారతీయకళా ప్రదర్శనలోని ప్రాచీన శిల్పం

తొలి రష్యన్ యాత్రికుడు

(శేష పేజీ తరువాయి)

దూరాన కృష్ణానదీ తీరాన శివాలయం వున్న పర్వతానికి బయలుదేరి వెళ్ళారు. వారక్కడికి వెళ్ళిన రోజున ఆ అలయంలో ఉత్సవం జరుగుతోంది. అది చూచి, "భరతదేశమంతా ఇక్కడేవుంది" అని నికిటిన్ అభిప్రాయపడ్డారు.

మరొక గొప్ప లక్షణం

నికిటిన్‌లోగల మరొక గొప్ప లక్షణాన్ని గురించికూడా ఇక్కడ చెప్పాలి నికిటిన్ రష్యన్ అర్థడాక్స్ చర్చికి చెందినవాడు. ఆ మతమే ఆ అయనకు అభిమానం మెయ్య ఒకసారి అయనను ముస్లిం మతం స్వీకరించమనలేదని. లేకపోతే అతని అస్థి అంతా స్వాధీనం చేసుకోబడుతుందని బెదిరించి కూడా చేయబడతానని, జాగిర్లు చెందిన ఖాన్ బెదిరించారు. అయినప్పటికి నికిటిన్ అంతకు లొంగలేదు. తన మతాన్ని మార్చుకోడానికి అయన అంగీకరించలేదు. "ఏది నమ్మదగిన మతమో ఆ భగవంతునికి తెలుసు. దేవుడొక్కడే అని గుర్తించేదే నిజమైన మతం. పరిశుద్ధమైన ప్రదేశంలో నిర్మలమైన చిత్తంతో అయన పేరు స్మరించడం ముఖ్యం" అనే హిందూ ప్రవచనం అయనకు తెలుసు. హిందూమతాన్ని, హిందువుల సదాచారాలను అయన గౌరవించారు.

చేతిలో పైసాలేకుండా, తనకు కొత్త పరిశీలనమైన భారతదేశంలో అయన అతి సంతోషంతో పరిచయాలు ఏర్పరచుకొనేవారు. అందులోనూ వివిధ వృత్తులలో వున్న వారితో స్నేహాలు చేయడం విశేషంగా అద్భుతమైన విషయం. అ పరిచయాల మూలంగానే నికిటిన్ బహుముఖమైన అ కాలపు భారతీయ జీవితాన్ని గురించి పూర్తిగా తెలుసుకోగలిగారు.

నికిటిన్ ప్రసిద్ధ "యాత్ర" అనే గ్రంథములో భారతదేశాన్ని గురించి చాలా ఎక్కువగా వ్రాసినా, ఆగ్నేయ ఆసియా అంతటినీ గురించిన సమాచారాన్ని కూడా అయన కలా ఇచ్చారు. పర్షియన్ సింధుశాఖలోని రేవు పట్టణమైన ఓర్మజ్ నుంచి, భారతదేశానికి అక్కడినుంచి సీలోన్ బర్మాలకు, చైనాకు అయన కొనసాగించిన ప్రయాణంలో దారిపొడుగునా చూసిన ప్రాంతాలు, ప్రజల జీవితాలు అయన వర్ణించారు.

నికిటిన్ తమ గ్రంథంలో భారతదేశాన్ని గురించి చేసిన వర్ణనలలో భారతీయ వాణిజ్యాన్ని విస్మరించలేదు ప్రధాన భారతీయ వాణిజ్య కేంద్రాలను గురించి, ఇతర వాణిజ్య కేంద్రాలను గురించి అక్కడ విక్రయించే వస్తువులు మొదలైన వాటిని గురించి దాలా విలువైన సమాచారాన్ని అయన తమ గ్రంథంలో ఇచ్చారు. ఓర్మజ్ పట్టణానికి ప్రవేశం అన్నిదేశాలవారికి వర్తకులు వస్తూవుండేవారని, అక్కడ దొరకని వస్తువు అంటూ ఏదీలేదని అయన వ్రాశారు. అలాగే జాబుల్ పట్టణానికి, ఈపట్టణ జరేబిసూ, భోసాసూ, తుర్కెస్థాన్ దేశాల నుంచి గుర్రాలు దిగుమతి అవుతూవుండేవి. పట్టణంలో ఉపయోగించే మసాలా పదార్థాలు కాలిట్ ప్రదేశ కేంద్రంగా వుండేవి. పిలిమంబుకు గుజరాత్ కేంద్రంగా వుండేవి. ఏనుగులకు, వజ్రాలకు సింహళం కేంద్రంగా వుండేవి. బర్మాలోని పెగూ పట్టణంలో బౌద్ధ వర్తకులు ఎక్కువగా వుండేవారు. మంచి మంచి రత్నాలు కూడా అక్కడ లభించేవి. పింగాణీ సామగ్రికి చైనా పెట్టబడి పేరుగా వుండేది.

తిరుగు ప్రయాణం

1472 వసంత రుతువులో నికిటిన్ తన మాతృదేశానికి తిరిగి పోవాలని నిశ్చయించుకున్నారు. ఆ తిరుగు ప్రయాణం అనేక సాహస కృత్యాలతో నిండివుంది.

ఒక భారతీయ నౌకలో దాబల్ మంది బయలుదేరి ఒక నెలరోజులు తరువాత సొమాలీ తీరానికి చేరుకున్నారు. అక్కడ ఓడదొంగలు అయనను దోచుకున్నారు. తాము తెచ్చిన విస్తారం, మిరియాలు మొదలైనవాటినన్నిటినీ అక్కడ దొంగలు స్వాధీనంచేసుకొని నికిటిన్ అయన సహచరులు అరేబియన్ ద్వీపకల్పంలోని మాస్కాట్‌కు చేరుకున్నారు. ఆ తరువాత ఓర్మజ్ చేరారు. అప్పుడు పర్షియాలో జరుగుతున్న యుద్ధాలు అయన ప్రయాణానికి అడ్డంకి కలిగించాయి. అయనకు బాగా తెలిసిన మార్గం గుండా కాస్పియన్ సముద్రాన్ని చేరుకోడానికి వీలుపడకపోయింది. ఉత్తర పర్షియాలోని కోషన్ నుంచి అస్ట్రాఖాన్‌లోని కాస్పియన్ వైపుగా ప్రయాణించవలసి వచ్చింది. ఆ తరువాత అయన వల్గా సముద్రం రేవుపట్టణమైన త్రాపెజుండ్‌కు వెళ్ళారు. అక్కడ టుర్కిష్ అధికారులయన వద్ద మిగిలినవన్నీ లాక్కున్నారు. అయినప్పటికీ తమను తన మాతృదేశానికి వెళ్ళనివ్వడానికి అయన వంతోషించారు. వల్గాసముద్రంలో ప్రయాణం చేస్తూవుండగా తుపాను వచ్చింది. ఎలాగో కష్టపడి అయన క్రిమియా తీరాన వున్న కాఫా పట్టణం చేరుకున్నారు. అక్కడి నుంచి కీవ్ స్మోలెన్స్క్ పట్టణాలు గుండా ఉత్తర దిశగా ప్రయాణించి మాస్కోకు వెళ్ళారు. పట్టణం చేరుకోవాలనుకున్నారు. కాని భారతదేశాన్ని విడిచి వచ్చిన తర్వాత తన తీర్థయాత్రలో పడిన కష్టం మూలంగా అయన ఆరోగ్యం దెబ్బతింది. చివరకు తన స్వంత పట్టణమైన త్వేర్ చేరుకోకుండానే స్మోలెన్స్క్ సమీపంలో అయన మరణించారు.

రూపజ్యోతి

శ్రావ్యకంఠుడు

చాలకాలం క్రితం మాదదేశాన్ని పాలిస్తుండేవాడు అయన తన ప్రజలను కన్నబిడ్డలవలె కాపాడేవాడని ప్రతీతి. పూసేనుడికి లేక లేక ఒక అబ్బాయి పుట్టాడు. మగబిడ్డడు లేడని దిగులున్నా, అమెనే పుత్రుడుగా భావించి సకలవిద్యాపారంగతుడు చేశాడు.

యౌవనం ప్రవేశించగానే ఫల్గుణి పంచమి పండుగకాలం మెరిసిపోయే రాజకుమారికి వివాహం యోగ్యమైనదని రాజు సంకల్పించుకున్నాడు.

ఆ రాజ్యంలోనే శ్రావ్యకంఠుడనే యువకుడుండేవాడు. అతడు తన గానమాధుర్యంతో ప్రజలను ముగ్ధులను చేసేవారి అభిమానాన్ని పొందుతుండేవాడు. అతని గానం గంధర్వగానం అని కర్ణాకర్ణికగా విన్న మహారాజు రాకుమారి పుట్టిన రోజు సందర్భంలో అతనిని పిలిచి గాయకులలో గానకచేరి చేయించాడు. శ్రావ్యకంఠుడు గానమాధుర్యాన్ని పొగడనివారి లేరనడం అతిశయోక్తికాదు. అతని కీర్తి కొలదికాలంలోనే చుట్టుపక్కల ప్రాకింది.

వరదాలదాటువ వుండి శ్రావ్యకంఠుని గానమాధుర్యాన్ని విన్న రాకుమారికి అతనంటే ఒకవిధమైన అభిమానం కలిగింది. గాయకుని ఎదుటగా చూసినాగాని, మాట్లాడినాగాని ఎదుట రాకుమారి అతనిని ప్రేమిస్తూ వుండేది. రాకుమారి సౌందర్యాన్ని దర్శించకపోయినా అనుభవించి విని ఆ మెపై మనసుపడ్డాడు శ్రావ్యకంఠుడు

ఇరువురిమధ్య హృదయ కాంక్షలు మున్నప్పుడు వీరు కలుసుకోవటం ఎలా సాధ్యం అవుతుంది? ఇది ఇలా వుండగా, రాకుమారికి తగిన వరుణ్ణి గురించి విచారిస్తున్నాడు రాజు ఒకానొక రోజున ఆ మాట నోట రాకుమారికి తెలియజేశారు. ఆ మాట విన్న రాకుమారి నీమిచేయగలదు? వరేగ కొన్నాళ్ళకు రైతుకుటుంబానికి తన దృష్టి తన మనసులోని మాట చెప్పింది.

ఆ మాట విన్న రాజు ఆగ్రహోద్రగ్రుడై "ఈ సారి ఆ మాట అన్నావంటే కఠినంగా శిక్షింపబడతావు. వాడెక్కడ, నేనెక్కడ? నాకు కాబోయే అల్లుడు నాతో సరిసాటివాడై వుండాలి" అన్నాడు.

ఇక చేసేదేమీ లేక రాకుమారి తిండి తప్పులుమాని మౌనవ్రతం పట్టింది. ఎన్ని విధాల చెప్పినా వినలేదు. ఇక ఇ మార్గ కాదని, శ్రావ్యకంఠునిపై లేనిపోని నిందలుచేసి దేశ బహిష్కారం విధించాడు. అలా దూరంచేస్తే రాకుమారి మనసు మార్చగలుగుతుందనే ఆశతో.

ఎవరెలా వున్నా, ఏమేమి జరుగుతున్నా బయటకూడా తన కాలక్రమాన్ని దొర్లిస్తునే వున్నాడు.

ఇలా వుండగా, రాజు మృగయా వినోదార్థమై అడవులో మృగాలను వేటాడి ఒక చెట్టుకింద కూర్చుని అలసటతీర్చుకుంటున్నాడు. కొంతసేపటికి నిద్ర పోయాడు. నిద్రలేచి చూసేసరికి తన కళ్ళ ముందున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. వ్రణయరంగంలో వున్న ఆ లేడి జంటను శైవవం చేసుకోవలని. వింటిని ఎక్కుపెట్టి అడలేదని నేలకూల్చాడు

అంతే! మగలేడి రూపంలో వున్న శివుడు మహోగ్రుడై "ఓరీ పాపి! పదవాంధకారంలో కన్నుమిన్నూ కానక నాకు రతీవియోగాన్ని కలిగించినందుకు నీ బంధు మిత్రులకు దూరమై, మానవత్వాన్ని మంటలిపి నీవు శిలవైపోవుగాక" అని శపించాడు

అపరాధం తెలుసుకున్న మహారాజు తీరపురుగుని కాళ్ళపై పడి కావ మోక్షమార్గాంతరం చెప్పమని వేడుకున్నాడు. "పోయిన నా ప్రేయసి తిరిగాదు విన్నేమి చేసినా ప్రయోజనం లేదు. కాని, నా కానం తిరుగులేనిది అయినా, నీ ప్రార్థనకు నా మనస్సు కరిగింది. కాలక్రమాన శ్రావ్యకంఠుడు, తన గానమాధుర్యంతో నీ శాపకారాన్ని కరిగించి నీ కావమోక్షానికి కారణ పడుతాడు" అని చెప్పి అంతర్ధానమయ్యాడు

సంవత్సరాలు కాలగర్భంలో కలిసిపోయాయి. దేశ బహిష్కారి అయిన "శ్రావ్యకంఠుడు రోజూ కోటలు వుటూ, నిలువ లేకుండా తిరుగుతూ, ఎందరో మహానుభావులను దర్శించి, విద్యలను నేర్చుకుంటూ తన చుట్టూ కొందరుగూడి విద్యార్థులుగా శిష్యులు చెక్కుతున్న ఒక శిల్పి దగ్గరకు వెళ్ళి సంభాషణ చేస్తూ కూర్చుండిపోయాడు. శిల్పి సమర్పణతో కొలుకుని, తన వృత్తిలోని సంగ్రహంగా తెలిసిన మీద, శిల్పి పని తీరు మీద అతని దృష్టి పోయింది శిల్పి పని నేర్చుకుంటూ వుండేవాడు. అనతికాలంలోనే శిల్పకారహస్యాలు తెలుసుకున్న "శ్రావ్యకంఠుడు" పట్ల ప్రేమాభిమానాలు చూపించాడు శిల్పాచార్యుడు.

ఆ శిల్పి వున్న రాజధానిలో అష్టదేవతలకు పుండరీకుని శిల్పాన్ని చేయడానికి ఉపయోగపడే మంచి రాళ్ళకోసం శ్రావ్యకంఠుని పంపించాడు. ఆ వృద్ధ శిల్పాచార్యులు.

అలా పయనిస్తున్న శ్రావ్యకంఠుడు సీమలో వున్న ప్రక్కగా పోతూ అనుకోకుండా ఆ శిలను చూసి ఎవరో చెక్కినట్టు భయం చిహ్నాలని చూడకానికి వెళ్ళాడు.

శ్రావ్యకంఠుడు ఆ శిలను పరీక్షిస్తూ, దగ్గర పరిశీలించుతూ వంగినవాడు అలాగే నిలబడిపోయాడు. "ఏమిటి? ఇది శిల్పం కాదా? సరిగా

అలా పయనిస్తున్న శ్రావ్యకంఠుడు అక్కడ ఒక పెద్ద రాతిపై కూర్చుని ఆ శిలను చూసి ఎవరో చెక్కినట్టు భయం చిహ్నాలని చూడకానికి వెళ్ళాడు.

శ్రావ్యకంఠుడు ఆ శిలను పరీక్షిస్తూ, దగ్గర పరిశీలించుతూ వంగినవాడు అలాగే నిలబడిపోయాడు. "ఏమిటి? ఇది శిల్పం కాదా? సరిగా

శేష పేజీ తరువాయి

పెళ్ళిలడాడు

"సర్వ స్వేచ్ఛ"



కరీంనగర్ జిల్లాకు కొత్త రేడియో స్టేషన్

హైదరాబాద్, జూన్ 25— కరీంనగర్ జిల్లాలో సమాచారాల వాణి కిందటి నెలలో కొమ్మిని సామువాయకవు రేడియో స్టేషను నెలకొల్పినట్టు తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రంలో 18 పురపాలక సంఘాలు శత వార్షికోత్సవం జరుపుకొనడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చినట్టు వెల్లడైన వార్త.

ఆకాశవాణి

సోమవారం, జూన్ 27

[శక 1888 ఆషాఢ 6]

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత శకలం, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.31 స్థానిక ప్రకటనలు, 6.30 సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 9.30 ఆంధ్ర దేశపు జానపదగీతాలు, 9.45 అమర భారతి, 10.30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.50 వాద్య గోష్ఠి 7.00 తెలుగులో వార్తలు, 7.15 పరమి విజయలక్ష్మి, 7.45 ఎమ్. జె. రావు 8.30 ఎమ్. జె. రావు మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. సా॥ 6.30 స్థానిక ప్రకటనలు, 7.00 తెలుగులో వార్తలు, 7.30 వికాస తరంగిణి, 7.45 చిత్రసీమ. 8.00 విశ్వ విద్యాలయాలకు. 8.40 చిత్రసీమ 9.45 అమరభారతి, 10.35 ప్రసార సమాప్తి

హైదరాబాద్ - బి

39.42 మీ (9355 కిలో సై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.30 వి. అంకయ్య. మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 పరమి విజయలక్ష్మి, 2.10 వాద్య సంగీతం. సా॥ 5.31 హైదరాబాద్ ఎ వలె 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం,

వరంగల్లులో ప్రధాని శ్రీమతి ఇందిరకు ఘనంగా స్వాగతం



వరంగల్లులో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రధాని ఇందిరా గాంధి ఉపన్యసించినప్పటి ఫొటో

వరంగల్లులో కాకతీయ మెడికల్ కాలేజి నూతన భవనాలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని, జిల్లా కలెక్టర్‌ను, వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు

ఆంధ్రనాయకుల సయోధ్య

ప్రధాని ఇందిరాగాంధి వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కడప, జూన్ 25— ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రాజకీయ రంగంలో ఏర్పడిన సయోధ్య ఫలితాలను గురించి శోభ్యం చెప్పడం కష్టమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న చెప్పారు.

ఆంధ్రకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల మధ్య కొత్తగా తలెత్తిన ఒడంబడికపై వ్యాఖ్యానించవలసిందని పత్రికా ప్రతినిధులు అడుగగా ఆమె సమాధానమిస్తూ "ఇది మరింత సామైక్యంకోసం అని వారు చెబుతున్నారని" అన్నారు.

"మీ నాయకత్వాన్ని బలపరచడంకోసం ఆంధ్ర కాంగ్రెసునాయకులు పోటీపడుతున్నట్టు కనిపిస్తున్నది" అని ఒక విలేకరి వ్యాఖ్యానించగా ఆమె నవ్వి వూరుకున్నారు.

మరొక ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ "ప్రజల వర్గ రాజకీయాలవల్ల కంటె వ్యక్తి సమస్యలవల్లనే అవ్యక్తి చూడగల్గినది మన అభిలాష" అన్నారు.

శ్రీ భూపేష్ గుప్తా "అలవాటు"

ప్రధాని ఇందిర వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కడప, జూన్ 25— రూపాయి విలువ తగ్గింపుకర్యమ విమర్శిస్తూ శ్రీ భూపేష్‌గుప్తా ఉపయోగించిన పదజాలాన్ని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విన్న ప్రస్తావిస్తూ శ్రీ గుప్తా గత పద్దెనిమిది సంవత్సరాలుగా ఇలాంటి పదజాలాన్ని ఉపయోగిస్తున్నారని, దీనిలో కొత్త ఏమీ లేదని అన్నారు.

పార్లమెంటుకు ముందు తెలుపకుండా రూపాయి విలువ తగ్గించారన్న విమర్శను గురించి ఆమె ప్రస్తావిస్తూ ముందుగా ఈ విషయం చర్చిస్తే కోట్లాది రూపాయలు నష్టంకాగలదని, అందువల్ల బడ్జెట్టుపై చర్చ జరిపినట్టు దానిపై చర్చ సాగించడానికి వీలు లేదని అన్నారు.

జనరల్ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

పి.సి.సి. అధ్యక్షులకు కాంగ్రెస్ కార్యదర్శి లేఖ

న్యూఢిల్లీ, జూన్ 25—వచ్చే జనరల్ ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే విషయంలో ఏమైన కొత్త పద్ధతులను కేంద్ర కమిటీకి సూచిస్తారా తెలుప వలసిందిగా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులకు సర్క్యులర్లు పంపారు.

అభ్యర్థుల ఎన్నిక విషయంలో పెక్కు సమస్యలు ఉత్పన్నమైనాయని శ్రీ సాదిక్ పేర్కొన్నారు. ఎన్నికపియమావళి ఎప్పుడూ ఒకటే అయినప్పటికి, ప్రతి జనరల్ ఎన్నిక సమయంలో ఎన్నిక విలువమావళి విషయమై విశదంగా చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు.

అభ్యర్థుల ఎన్నికల విషయంలో ఎట్టి అభిప్రాయాలకు, పక్షపాతాలకు తావు లేకుండా చేయడానికి పి.సి.సి.సి సాధ్యమైనంతగా ప్రయత్నిస్తుందని అన్నారు.

ఎన్నిక కాలం మొదలుగానే అభ్యర్థుల ఎన్నికకు కార్యక్రమం అన్ని స్థాయిలోన పూర్తి కావాలి అని శ్రీ సాదిక్ పేర్కొన్నారు

ఇప్పటికే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వియమితులైన శ్రీ సాదిక్ అలీకు ఎక్కువ బాధ్యతను అప్పగించారు.

దాదాపు 350 పుస్తకాలు సంపాదించుకొని, తమిళం బోధనాభాషగా పి. యు. సి. కోర్సులో ప్రవేశించగోరిన రెండు వేల మంది విద్యార్థులు ఇబ్బందుల్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంప్రకటించినట్టు తిరుచిరపల్లి వార్త.

ఆందోళనలవల్ల సమస్యలు తీరవు"

ప్రభుత్వంతో ప్రజలు సహకరించాలని

కడప సభలో ప్రధాని ఇందిరాగాంధి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) కడప, జూన్ 25—

రాజకీయ సంబంధమైన ఆందోళనలవల్ల దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలు పరిష్కారం కాబోవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హెచ్చరించారు.

నిన్న రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆమె సమర్పిస్తూ కొన్నిప్రాంతాలలో ఇలాంటి ఆందోళనలు జరిగినవని, వాటివల్ల పరిష్కారమార్గాలు దొరకలేదు సరికదా జాతీయ సంపద నాశనమైనదని అన్నారు.

ప్రజలు ప్రభుత్వంతో సహకరించి ఈ సమస్యలకు పరిష్కారమార్గాలను కనుగొనడంలో తోడ్పడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ధరల పెరుగుదల గృహిణులకు ఆందోళన కలిగిస్తున్నమాట నిజమేనని ఆమె అన్నారు. అయినా కొంతకాలంపాటు వారు ఓపికపట్టాలని హితవుచెప్పారు.

కొంత కాలంగా వాడు ఓర్మితో వ్యవహరిస్తున్నారని, మరి కొన్నాళ్ళు ఓర్మితో వుంటే మన సమస్యలు పరిష్కారమై శాంతియుత జీవనం గడిపే అవకాశ మేర్పడగలదని ప్రధాని అన్నారు.

ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనడంతోపాటు స్వయంస్వయమృద్ధి సాధనకు ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆమె అన్నారు.

నేడు మనకు ఆహారం కొరత వున్నదని, మనకుతోడ్పడడానికి మిత్రదేశాలు అంగీకరించినవని ఆమె వివరిస్తూ, ఆహార ధాన్యాల సహాయాన్ని సమర్పస్వీకరించరాదని కొందరు వాదిస్తున్నారని, కాని ఇలా సహాయం స్వీకరించడంవల్ల ప్రజల యిబ్బందులు తగ్గించవచ్చునన్నది ప్రభుత్వం అభిప్రాయమని చెప్పారు.

ఈ నిర్ణయం తప్పుకాదన్నారు.

సమస్యలను స్వయంగా పరిశీలించడానికై తాను ప్రధాని పదవిని చేపట్టినప్పటినుంచి ప్రగతి వైపరీత్యాలవల్ల గడ్డు పరిస్థితులకు లోనైన ప్రాంతాలను సందర్శిస్తున్నానని ఇందిరా గాంధి అన్నారు.

రాయలసీమ ప్రజల సమస్యలను తాను అర్థం చేసుకున్నానని, పశుర్తు ప్రణాళికకు తుది రూపు మీయడంలో ఇలాంటి ప్రాంతాలకు తోడ్పడడానికి ప్రత్యేకమైన కేటాయింపులు వుండాలని నిర్ణయించబడినదని ఆమె అన్నారు.

ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానికి స్వాగతం చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధి హిందీ ప్రసంగాన్ని శ్రీ పి. వి. నరసింహారావు తెలుగులోకి అనువదించారు.

ఈ సభకు సుమారు లక్షమంది ప్రజలు హాజరయ్యారు.

భాషా సమస్య

నిన్న ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రధాని ఇందిరా గాంధి మాట్లాడుతూ దక్షిణాదివారిపై హిందీని బలవంతంగా రుద్దాలన్నది ప్రభుత్వం అభిమతం కాదని పునరుద్ఘాటించారు.

కొన్ని ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ హిందీ భాష తెలుగు, తమిళ భాషల స్థానాలను తొలగించబోవడం లేదని, అధిక సంఖ్యాకులకు హిందీ వచ్చునన్నదానిని ఒక ప్రాంతం వారికి మరొక ప్రాంతం వారికి మధ్య వివిధోగించే భాషగా అభివృద్ధి పరచవలసి వున్నదని అన్నారు.

దక్షిణాది వారిని హిందీ నేర్చుకొనమని బలహీనపరచి యిచ్చినట్టుగానే ఉత్తరాది వారు ఏదో ఒక దక్షిణాది భాషను నేర్చుకొనాలని ఆమె అన్నారు.

శాశ్వత క్షామ నివారణ పథకాలు

మరొక ప్రశ్నకు ప్రధాని జవాబు ఇస్తూ అంధ్ర ప్రాంతంలోనే కాక మొత్తం దేశంలో తరచుగా అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఇవి దీర్ఘకాలిక ప్రాతిపదికపైన, స్వల్పకాలిక ప్రాతిపదికపైన కూడా జరగాలని భారత ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

రాయలసీమను గురించి ఆమె ప్రస్తావిస్తూ, తుంగభద్ర ఎగువ కాల్వ రెండవ దశను చేపట్టాలని తాము యోచిస్తున్నామన్నారు.

వేరుశనగ సూనె, ఇతర సూనెల ధరలు పెరిగిపోవడాన్ని గురించిన ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ ఈ ధరలు పెరిగినవని ఆమె అంగీకరించారు.

అయితే దేశంలో విత్తి కొరత వుండడమే ఇందుకు ముఖ్యకారణమని, వీటి దిగుమతికి ప్రభుత్వం సంకల్పించినదని అన్నారు.

జులైలో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని ఆగమనం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కడప, జూన్ 25— నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాల్వ నీటిని విడుదల చేయడానికై జులై నెలాఖరు ప్రాంతంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు.

వరంగల్లు నుంచి కడప వస్తేటప్పుడు తాను బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ రిజర్వాయర్‌ను చూడాలని ఆమె పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఆమె ప్రయాణం చేసిన విమానం తక్కువ ఎత్తు నుంచి వెళ్ళిన కారణంగా రిజర్వాయరులో నీళ్ళు చేసిన నీటిని ఆమె చూడగలిగారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ విషయాలను కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఆమెకు మ్యాప్ సహాయంలో వివరించారు.

30వ తేదీ రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 25—25వ తేదీన జరగవలసిన రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ అనధికార పార్టీల సమావేశం 30వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు రంగారావులో జరుగుతుందని రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకటించారు.

వైభవంగా విశాఖలో ప్రధానికి స్వాగతం

నగరంలో ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించాలని

అఖిలపక్ష సంఘం మెమొరాండం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) విశాఖపట్నం, జూన్ 25—

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చిన సందర్భంలో విమానాశ్రయంలో మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రభృతులు ఘనమైన స్వాగతం చెప్పారు.

ప్రధానికి స్వాగత మిచ్చిన వారిలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రాజా పాగి సీతారామరాజు, మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. యస్. యస్. రాజు, కలెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్, డి ఐ జి. శ్రీ నారాయణస్వామి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుబ్రహ్మణ్యం, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ సాగి సత్యనారాయణరాజు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. లక్ష్మణదాసు, స్థానిక శాసన సభ్యులు శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి, శ్రీ ఏ. వి. భానోజీరావు, జిల్లా హరిజన సేవక సంఘం అధ్యక్షులు శ్రీ జె.జె. యల్లాజీరావు, స్థానిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఇతర అనధికారులు వున్నారు.

ప్రధాన మంత్రికి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయంలో పేలాదిగా ప్రజలు గుమిగూడారు. పట్టణమంతా స్వాగతద్వారాలతోను జండాలతోను అలంకరించబడింది. కొన్ని ద్వారాలమీద "మాకు ఉక్కుఫ్యాక్టరీ కావాలి" "దేశానికి సేవచేయడానికి విశాఖపట్నానికి ఉక్కుకండరాలు కావాలి" అనే నినాదాలు వ్రాసి వున్నాయి.

విమానాశ్రయంనుంచి ఇండస్ట్రియల్ ఎస్టేట్ వరకు విశాఖపట్నాన్ని అలంకరించే కార్యక్రమాన్ని పెందుర్తి సమితి అధ్యక్షులు శ్రీ ఎ. యస్. గుప్త, జిల్లాయువక సమాజ్ అధ్యక్షులు శ్రీ పి. అప్పలనరసింహం పర్యవేక్షణ చేశారు.

ప్రధానిని కేంద్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, న్యాయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి డాక్టర్ గోపాలరెడ్డి ఉన్నారు

అఖిలపక్ష కార్యదర్శి సమితి శ్రీ తెన్నేటి విశ్వనాథం నాయకత్వాన ప్రధానికి సమర్పించిన మెమొరాండంలో విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని అభ్యర్థించింది.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. సూర్యారావు, శ్రీ బి. మల్లికార్జునరావు ఇదేపని యాన్ని పురస్కరించుకొని పట్టణకాంగ్రెసు, సేవాదల్ ప్రేమ్ యూనియన్ కాంగ్రెసు యూత్ కాంగ్రెసు తరపున మరొక మెమొరాండాన్ని ప్రధానికి సమర్పించారు.

తాష్కెంట్ ఒప్పందం: పోప్ పాల్ ఆశాభావం

వాటికన్‌సిటీ, జూన్ 25— తన కనీ ప్రియతమ దేశాలైన ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన తాష్కెంటు ఒప్పందం ఆ దేశాల సాంఘికాభివృద్ధికి, అభ్యుదయానికి తోడ్పడే సహకారానికి నాంది కాగలదని తాను ఆశిస్తున్నట్టు పోప్ పాల్ విన్నవించారు.

"కార్డినల్స్ సేక్రెడ్ కాలేజి" సభ్యుల సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితి పై ఆయన మాట్లాడుతూ ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంపూర్ణ జరిగినప్పుడు తాను తెంతగా ఆందోళన చెందినదీ వివరించారు.



వరంగల్లులో గత శుక్రవారంనాడు కాకతీయ మెడికల్ కాలేజి భవనాలకు ప్రారంభోత్సవం చేసిన తర్వాత ప్రధాని ఇందిరా గాంధి ప్రసంగించినప్పటి ఫొటో. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా వేదికపై వున్నారు



వరంగల్లు కాకతీయ మెడికల్ కాలేజి నూతన భవనాలు. వీటికే ప్రధాని ఇందిర మొన్న వరంగల్లులో ప్రారంభోత్సవం చేసింది



విజయవాడలో జవహర్ ఆటోనగర్‌కు ప్రధాని శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

ఇండియాకు తిరిగి పాక్ దురాక్రమణ ప్రమాదం

జనసంఘం అధ్యక్షుని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— జనసంఘం పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం జరగుతున్నప్పటికి ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలు ఉత్తమంగా వున్నాయని భారతీయ జనసంఘం అధ్యక్షుడు బలరాజ్ మధోక్ నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

పార్టీ బాగా అభివృద్ధి చెందుతున్నదని, జమ్మూ కాశ్మీరు, హరియానా, పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహారు, రాజస్థాన్ మున్నగు పెక్కు ప్రాంతాలలో కాంగ్రెస్ తరువాత బలవంతమైన పార్టీగా జనసంఘం అభివృద్ధి చెందినదని ఆయన తెలియజేశారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితి దృష్ట్యా వచ్చే ఎన్నికలలో జనసంఘం అద్భుతంగా ఎన్ని స్థానాలలో గెలుపొందగలదన్న విషయం చెప్పడం సాధ్యంకాదని, అయితే గత ఎన్నికలలో కన్నా ఈ సారి ఎన్నికలలో ఎక్కువ స్థానాలలో గెలుపొందడం నిశ్చయమని అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో సైన్యాన్ని కేంద్రీకరిస్తున్న దృష్ట్యా పాకిస్తాన్ ఇండియాపై తిరిగి దురాక్రమణ జరుపగలదన్న అభిప్రాయాన్ని శ్రీ మధోక్ వ్యక్తంచేశారు.

హిమాలయాల కనుమల గుండా రాకపోకలకు వచ్చే జూలై నెల నుంచి నవంబరు వరకు అనుకూలంగా వుంటుంది కనుక ఆ కాలంలో ఇండియా కడు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. నాగా, మిజోల ప్రాంతాల లోపలికి చైనీయుల అక్రమ ప్రవేశం విషయమై తీవ్రంగా పరిశీలించవలసి వున్నదని అన్నారు.

గిల్‌గిట్ ప్రాంతంలో పాకిస్తాన్ తన సైన్యాన్ని సమీకరిస్తున్నదని, ఆ ప్రాంతాన్ని తెలివిమానాలు దిగడానికి వీలుగా తగు ఏర్పాట్లను పాకిస్తాన్ చేసిందని శ్రీ మధోక్ పేర్కొన్నారు.

రూపాయి విలువ తగ్గించడం విషయాన్ని ప్రస్తావించి, అది పోషణం పేరుతో ఆర్థిక వ్యవస్థను అవక తవకగా నిర్మించిన ఫలితమని శ్రీ మధోక్ వ్యాఖ్యానించారు.

దేశాన్ని అభివృద్ధి చేసే విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం పటిష్టమైన శ్రద్ధచూపడం లేదని శ్రీ మధోక్ ఆరోపించారు.

వచ్చే ఎన్నికలలో జనసంఘం పార్టీ ప్రజా జీవిత విషయమై ప్రస్తావించి, ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేని పార్టీలతో ఎటువంటి సంబంధం పెట్టుకోబోమని అన్నారు.

జాతీయ జీవితాలకు అనుగుణంగా లేని కారణంగా కమ్యూనిస్టు పార్టీకి దేశంలో ఏ నిర్దిష్టమైన భవిష్యత్తు లేదని అభిప్రాయపడ్డారు.

శ్రీ ఉజ్జల్‌సింగ్

చండీఘర్, జూన్ 25— పంజాబు తాత్కాలిక గవర్నర్‌గా నియమితులైన శ్రీ ఉజ్జల్‌సింగ్ జూలై ఒకటవ తేదీన తన కొత్త పదవీస్వీకారం చేయనున్నట్లు విన్న ఇక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది. ఆయన జూన్ 28వ తేదీ ఉదయం చండీఘర్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

S S L C రిజిష్టర్ పోయినది

నా కుమార్తు విమ్మగడ్డ నాగేశ్వరరావు ది 21-6-66 న గుడివాడనుండి గుంటూరు వెళ్ళు ఎక్స్‌ప్రెస్ రైలులోనుండి విజయవాడ పెట్టెలోనుండి నెంబరు D. SSLC రిజిష్టర్ బుక్ పోయినది. ఈ పుస్తకము ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు అందచేసిన తగుబహుమతి ఇవ్వబడును.

విమ్మగడ్డ రామచంద్రరావు.
C/o. జయశ్రీ మోటారు వర్క్స్, విజయవాడ-2

ప్రకటన

ది స్కూల్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం-2.
(స్థాపితం: 1956)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లో యర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు శ్రేష్ఠమయిన శిక్షణ ఇచ్చుచున్న సుప్రసిద్ధ సాంకేతిక సంస్థ. కనీసార్హత S. S. L. C. పాస్ VIIth Form చదువు అయినా చాలును. కొత్త 2 సం॥లు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి P. W. D. హైవేస్, జిల్లా పరిషత్తు, పంచాయితీ, మ్యునిసిపల్, వివిధ హెల్తు మున్నగు ఇంజనీరింగ్ డిపార్టుమెంటులలో 125 రూ. పై ఉద్యోగములు దొరకగలవు. 5 సం॥లు తర్వాతి గవర్నమెంటు L.C.E ; L.M.E , L.E.E., పరీక్షలకు ప్రైవేటుగా హాజరగుటకు గవర్నమెంటువారు అనుమతి ఇచ్చియున్నారు. గొప్ప విద్యార్హతలు గల అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపింపబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు పరీక్షలు, ప్రథమ స్థానములు పొందుటకు ప్రత్యేకశ్రద్ధ తీసికొనబడినది. సంస్థ ప్రాస్పెక్టసు, అప్లికేషను ఫారం ఒక రూపాయి.

ఎన్ టి ఫ్రాన్సిస్, ప్రకాశం,
M.E., A. M. I. E.,
ప్రిన్సిపాలు.

"చెమ్మీన్"లో మధు, షీలా - విఫల ప్రేమికులుగా

రాష్ట్రపతి స్వర్ణపతకం పొందిన

"చెమ్మీన్" నిర్మాణంలో ఎన్నెన్నో చిక్కులు

డైరెక్టర్ కారియట్ వివరణ

"ఎన్నో కేరళ నాటకం పరిచయం" అన్నారు శ్రీ రామూ కారియట్, చెమ్మీన్ చిత్రంతో తనను పరిచయం అన్యాస్థానిని పరిచయం చేసుకుంటూ

అంతటి అదృష్టంలోనే వుంది అనందమంతా. ఆ ఆనందం ఒక్కొక్కమారు అవధులు దాటితే ఆశ్చర్యంలేదు. ఈ సంవత్సరం రాష్ట్రపతి స్వర్ణపతకం సంపాదించుకున్న మలయాళ చిత్రం "చెమ్మీన్" దర్శకుడు శ్రీ రామూ కారియట్. ఆలాటి అవకాశానికి, తద్వారా దక్కే అదృష్టానికి ఆదివారి. ఆ అవకాశానికి అందుకోగల అర్హతవుంది 1954 లో ఉత్తమ చిత్రాలకు రాష్ట్రపతి అవార్డులు ప్రకటించింది వెనుకటినుంచి స్వర్ణపతకం పొందిన తొలి దక్షిణాది చిత్రం చెమ్మీన్

శ్రీ పి. నారాయణరావు

కావడం. చెమ్మీన్‌కు తాను దర్శకుడు కావడం మరింత విశేషాలే.

మలయాళంలో సిద్ధహస్తుడైన రచయిత శ్రీ తకాసి శంకరపిళ్ళై రచించిన నవలకు (తెలుగులో "రొయ్యచేపలు" అని అర్థం) గ్రంథాన్ని ఆధారంగా తీసుకొంటూ తన్నే ఏలిమ్స్‌వారు నిర్మించిన చిత్రం ఇది. కేరళ్వసాహిత్య రంగంలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్న భారతీయ రచనలలో చెమ్మీన్ కూడా ఒకటి... మలయాళంలో మరి ఇతర భారతీయ భాషలలోకి, ఆ తరువాత కొన్ని విదేశ భాషలలోకి ఎన్నో సంవత్సరాల క్రితమే అనువదించబడింది. చెమ్మీన్; 1950 లోనే ఉత్తమ భారతీయ రచనగా సాహిత్య అకాడమీవారి అవార్డుతోపాటు, కేంద్రప్రభుత్వ సాహితీవేత్తల మన్ననలుకూడా అందుకున్నది.

ఎదురీత

"ఎన్నో కష్టాలు పడ్డాను. ప్రవాహానికి తెడుతీసాను, నలుగురూ నవ్వుచూచి నవ్వారు మొదట్లో" అంటూ తన చిత్రనిర్మాణ కథను ప్రారంభించాడు శ్రీ కారియట్. ఇలాంటి చిత్ర నిర్మాణానికి శ్రీ కారియట్ ఎంతోఅర్హత విశ్వాసంతో పూనుకున్నా, అయనకు చేదోడు వాదోడుగా నిలిచినవాడు ఒక్కరూ లేకపోయారు మొదట్లో. అక్కడక్కడే మిగిలిపోయారు. అయినా నారదీ: ఆయన పట్టిన పట్టు విడుపు లేదు. ఒక మంచి చిత్రాన్ని నిర్మించాలన్న ఆయన ఆశయం నెరవేరిపోలేదు.

విజయం ఆశయా అందరికీ వుంటాయి. కాని అవరణకు వచ్చేసరికి సమస్యల తోరణం మొదటి అడ్డుగోడై నిలుస్తుంది. శ్రీ రామూ కారియట్ ప్రతి భావంతుడైన దర్శకుడే కాని ఆయన దర్శకత్వం ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చిన చెమ్మీన్ తెలుగు ముందుకు రాలేక పోయారు. అంతటి సాహసానికి ఒడిగట్టలేక పోయారు. ఆయన తన ఊళ్ళోనే చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలమై పోయాయి. కొన్ని ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్‌కు దరఖాస్తు కూడా పంపారు. అప్పుకోసం. కొందరాయారు ఋణమైతే ఇస్తామన్నారు కాని అప్పు పుచ్చుకునే ముందు శతకోటి హామీలు, నాగ్గాలు, అనంతకోటి ఋజువులు చెమ్మన్నారు. తెస్తేనే కాని అప్పు నీకివ్వడమన్నారు. ఆశ రేగిన ఈ వహాయం కూడా లేకపోవడంతో విస్మయుడై, అసహాయుడై, ఏమీతోచని స్థితిలో వుండిపోయిన శ్రీ రామూ కారియట్‌కు అనుకోని మిత్రులు ఇద్దరు వచ్చారు. [illegible] బాబూ తారాలాలు (శ్రీ బాబూ పూజేరీ [illegible] తెలుగు.) వెంటనే కార్మికులే పిలిమ్స్ అనగలిగింది.

సమస్యల తోరణం

చెమ్మీన్ చిత్ర నిర్మాణం ఒక యజ్ఞంలా సాగిపోయింది. అనుకున్న వేళకు ముందే పిలిం తొలిపేరు. ఇక కలర్ ఫిలిం కన్నా మాపు మేరలోకూడా లేదు. కలర్ ఫిలిం కోసం కృషి కొనసాగింది. ఎన్నో మాసాల పోరాటం అనంతరంగాని ఈ కలర్ ఫిలిం లభించలేదు. వాటికికూడా ఎన్నో అంకెలు. [illegible]

ఎలాగైతేనేం- చిత్ర నిర్మాణం ప్రారంభమైంది. ఇందులో కూడా ఎన్నో సాధక బాధకాలెదురైనాయి. చిత్రమంతా "ఔట్ డోర్"లోనే ముగిందాలి. అందులోను సముద్రతీరం ఎంతో వ్యయప్రయాసలతో కూడినవని. ఒకసారి సముద్రం మీదనే వుండి షూటింగ్ జరుపుకున్నారట. అకస్మాత్తుగా గాలి ఉప్పెనవలె వచ్చింది. అతిరథులు, మహారథులు ఉన్న పడవ ఒక్కమారు తలకిందులైపోయింది. ఈ దేశంతో నిద్రలేమము, నీళ్ళ ఋణము తీరిపోయిందని తామంతాబాలిగానవ్వుకుంటున్న స్థితిలో బాంబు రక్షించి తమను ఒడ్డున చేరవేశారని, తమ అనుకొని అనుకతో కొడిగట్టిన ఆశలదీపాన్ని మళ్ళీ వెలిగించుకున్నామని చెప్పారు శ్రీ రామూ కారియట్, స్మృతివశంలో ప్రయాణం చేస్తూ.

ఖర్చు ఎనిమిది లక్షలకు మించిపోయింది - సాధారణంగా ఒక మంచి చిత్రం మలయాళంలో రెండున్నర లక్షలకే తయారవుతుంది - అలాంటి దశలో ఎనిమిది లక్షలు ఖర్చవ్వడం- పెద్ద ప్రమాదానికి.

సజీవమైన కథ

సజీవమైన కథకు న్యాయమైన రూపకల్పన చెమ్మీన్ చిత్రం, జీవితాలను స్వర్ణమయం చేసుకోవాలని, ఉరకలు వేసే యౌవనపు ఏడుపు తాముకనే బంగారు కలలన్నీ నిజాలు కావాలని. ఊహించుకుంటూ, ఆ ఊహలకు ఆశలను తోడించి సౌధాలను నిర్మించుకుంటూ వుండే ఇద్దరు ప్రేమికుల జీవిత కథ ఇది

వల్లెపట్టుడు సముద్రతీరాన శల్లిబాటుడిగా, తండ్రిదాటు బిడ్డగా, తోటి జవరాండ్ర చెలియగా ఉల్లాసంగా సెగెయేరలా జీవయాత్ర చేస్తున్న కేరళ నాయిక కారతమ్మ జెనవారి వరుచు సముద్ర తీరానికి వెళ్ళడం, పడవలను, పడవవారు తెచ్చే ఆ చేపలను చూస్తూ కాలయాపం, కాలక్షేపంచేసే కారతమ్మ హృదయంలో అక్కడి యజమాని, యువకుడు, అందగాడు అయిన పరీక్షట్టి ప్రవేశిస్తాడు, అతడు ముస్లిం, అయి జెనవడచు అయినా ఆ ఇద్దరిలో ఒకరిమీద ఒకరికి అనురాగాలు పెరగుతాయి,

కాని, కులంలోను,మతంలోను అంతస్థులలోను వుండే వ్యత్యాసాలవల్ల, పెద్దల విన్నలు హృదయాల మధ్య వుండే తారతమ్యాలవల్ల వారి ప్రేమ ఫలించదు. ఎక్కడో ఏ చెట్టు కిందనో వుంటూ, బ్రతకడం అంటే ఏమిటో తెలియక, ఒక్కొకమారు అహమహమంగాను, ఒక్కొకమారు అమాయకంగాను ప్రవర్తించే పరవి అనే అతగాడిని, కారతమ్మకు ఇతగాడిగా నిర్ణయించి పెళ్ళి జరిపిస్తారు పెద్దలు పరవి. కారతమ్మ ఎక్కడో దూర ప్రాంతాలకు వెళ్ళిపోతారు. కనిపించని తమ సంసారానికి గూడుకట్టుకుంటారామె.

దూరానికి వెళ్ళిన కారతమ్మకు మనశ్శాంతి వుండదు. మనస్సంతా వ్యగ్రాసం మీద, వ్యగ్రాసంలో వున్న ప్రియుని మీద లగ్నమై వుంటుంది. తనభార్య పాత చరిత్రను పరవికి ఆత్మకథ తప్పదు

ఈ సంఘర్షణల మధ్య ఆ ఇద్దరూ ఎదురుగుతున్న స్థితిలో కారతమ్మ తల్లి కన్నుమూస్తుంది. ఆ వార్తను కారతమ్మకు చెప్పడం ఒకవంక ప్రియుడు పరీక్షట్టి తప్పనిసరవుతుంది. అమె దగ్గరకు వస్తాడు. ఈ సంఘటన తప్పుగా భావించుకున్న గ్రామస్థులు ఏవేవో పూహించుకుని, ఆ ఊహలనే వాస్తవాలుగా అనువదించి ఒక చెవి నుంచి మరొక చెవి వరకు వేస్తారు. ఇది విన్న పరవి తన విశ్వసనానికి తాను గానే చిన్నబోతూ, దిక్కుతోచక, చేసేది మరొకటిలేక పడవ తీసుకుని సముద్రంలోకి వెడతాడు.

ఇద్దరిలో ఒక ఆధారం వుంది. ఏగృహిణి అయినా పరవుడుపని చెంతచేరితే, ఆ గృహ యజమానికి దుస్సు తప్పదని, ఇది సముద్ర దేవత విధించే శాసనమని వారి విశ్వాసం. ఇక్కడ సరిగ్గా అదే జరిగింది. ఇంత కాలానికి ప్రియుని చూచిన ఆనందంతో కారతమ్మ పరిక్షట్టి కౌగిట్లో కరిగిపోతుంది. అలా కరిగిపోయి పరవశం తెలియకుండా సముద్రానికి రాగా ఒక పిడుగుపాటు మీద పిడుగుపడి కుంగిపోతుంది. మరొక [illegible] ఆశకాశం వచ్చేది అప్పుడేమో:

చిత్రజ్యోతి

తెలుగు చిత్ర వార్తలు

రిపబ్లిక్ ప్రొడక్షన్స్‌వారి మూడవ చిత్రానికి "రక్తసింధూరం" అని నామకరణం చేశారు. ఈ చిత్రానికి శ్రీ ఎస్. రాజేశ్వరరావు సంగీతం సమకూర్చారు. వి. వెంకట్రావు, పి. సుశీల పాడిన "వస్తానుదే ఇలలో" అన్న పాటను కోడూరి బాబు సుందరీబాయిలపై చిత్రిస్తారు. మంటపాల సుశీల పాడిన "నీకోసరేగే నాలో మోగే" అన్న పాటను రాజశ్రీ, కోడూరి బాబులపై చిత్రిస్తారు. ఈ చిత్రంలో కోడూరి బాబే తండ్రి. కొడుకుల పాత్రలను ధరించడం అరుదు విశేషం. ఈ చిత్రం ఖాదరయిత దర్శకుడు సీతారాం.

ఆంజనేయరాజు తంచు తంతం

నాగి ప్రొడక్షన్స్‌వారి "మా లో కంలో యమలోకం" వచ్చే ఆగస్టులో పూర్తి చిత్రి బ్యాటర్స్ ద్వారా ఎదురుల కొనుగోలు చేయబడ్డ యమలోకం నేపథ్యం అరద్ర ప్రాణికి పేరు వచ్చాలను రంగస్థల నటుడు మణ్యాలి ఆంజనేయరాజు, తెలుగులకి చెందిన ఎ. వి. సుబ్బారావు పాడుతున్నారు. ఎన్. శాంతనారాయణ వర్మ వేషణలో తీస్తున్న ఈ చిత్రానికి పై వి. రావు నిర్మాత, దీనికి కాంతారావు, రాజశ్రీ, రాజబాబు, ప్రభాకరరెడ్డి, రాజబాబు, మిక్కిలినేని ప్రధాన నటిస్తున్నారు. బి. విశ్వనాథ దర్శకుడు.

"కన్నెమనసులు" జులైలో విడుదల

బాబూమూవీస్ వారి "కన్నెమనసులు" చెన్నపురిలో శ్రీ ఏవిఎమ్‌ద్వారా విడుదలకు సన్నాహాలు సాగుతున్నాయి. ఇప్పుడు జులై నెలవు శేదీనగాని, 14 వ శేదీనగాని విడుదల కావచ్చు. ముళ్ళపూడి వెంకటరమణ కథ వ్రాయగా, ఎస్. ఆర్, నంది సంభాషణలు వ్రాసిన ఈ చిత్రంలో ఆంధ్ర ప్రాణి, పి. సుశీల, ఘంటసాల పాడిన "ఓహో! తమ రేగా" అన్నపాట ప్రజాభిమాన పాత్రం కాగలదని భావిస్తున్నారు.

"ఈ ఉదయం నా హృదయం" "వలపులో వద్దు నద్దు వద్దంటూ పడ్డామలే" అన్న పాటలు కూడా తర్జనీయంగా వున్నట్లు విన్నవారు అంటున్నారు.

"భద్ర తిక్కన్న" ఆగస్టు 15 న ప్రారంభం

కమలా పిక్చర్స్ వారి బ్రహ్మాండమైన చారిత్రాత్మక చిత్రం "భద్ర తిక్కన్న" షూటింగు హైదరాబాదులో ఆగస్టు 15 వ శేదీన ప్రారంభం కానున్నది. ఈ చిత్రం నిర్మాత 28 సంవత్సరాల వయస్సు గల పి. ఆన్. రామదేవు దర్శకత్వం వహించే సమ్మదంలో వున్న వళనిని సముద్ర దేవత తన కబంధ హస్తాలలో ఇముడ్చుకుంటుంది. నవ్యత్వంగా ఇది కథ.

• • •

ముగించేముందు రెండు మాటలు: మన సీమలో, మనసంస్కృతి పీఠంలో తెలియక పిలిపారలదాటున జీవయాత్రచేస్తూ, అరువు తెచ్చుకున్న సంస్కృతితో,మాయా సంస్కారాలతో ఎవరికీ గౌరవ ప్రదంగాని చిత్రాలు నిర్మించే మన తెలుగు నిర్మాతలు, దర్శకులు బాలామందికి చెమ్మీన్‌లాంటి చిత్రం గుణపాఠం కాగలిగితే, మలయాళ దేశానికి తెలుగు ప్రేక్షకదెంతో ఋణపడి వుంటారు. ప్రాచీన సంస్కృతినిగురించి, చరిత్రకు తెలియని ఎన్నో సంఘటనలను గురించి "రుదాన తాన" పద్దతిన పదే పదే గొప్పలు చెప్పుకునే తెలుగు వారు మంగళు పెట్టి అవకాశం వచ్చేది అప్పుడేమో:

"కన్నెమనసులు" లో రామమోహన్, సుకన్య

రిపబ్లిక్ ప్రొడక్షన్స్‌వారి "ఎదిరీదారి" చిత్రం ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు "ఎదిరీదారి" ధరిస్తున్నట్టు అందరికీ తెలిసిందే.

"మర్యాద రామన్న"

రేఖా అండ్ మురళీవారి కొత్త చిత్రం "మర్యాదరామన్న" లో యువ్రాకారంగా పద్మనాభం హాస్యరసభరితమైన పాత్రను పరిస్తున్నారు. ఈ చిత్రానికి హేమాంబరధరావే దర్శకుడు.

"అర్ధరాత్రి" హడావుడి

హైదరాబాద్ మూవీస్‌వారి "అర్ధరాత్రి" షూటింగు మద్రాసులో సాగుతున్నది. కిరిలో ప్రధాన పాత్రలు అగ్గయ, భారతి నిర్వహిస్తున్నారు. ఈ మధ్య అతర్జాతీయమైన సెట్టింగుపై షూటింగు సాగింది. దీనిలో రమణారెడ్డి, సీతారామ్, తుంబరావు, బాలిక నటిస్తున్నారు.

"అమ్మా - నాన్న"

మోహన్‌పిక్చర్స్ వారు దాసరి మిరాసి దర్శకత్వంలో శ్రీమతి జమున, కల్యాణ్ కుమార్, ఎం. ఆర్. రాధ, నాగేష్, జావర్ సీతారాం, [illegible] సుబారితో నిర్మిస్తున్న తెలుగు చిత్రం "అమ్మా-నాన్న" త్వరలో ఆంధ్ర [illegible] మాతి పిక్చర్స్ ద్వారా [illegible] వెంకటేశ్వర పిలిమ్స్‌వారి ద్వారా [illegible] మదల కానున్నది. సంగీతం [illegible] పురుషోత్తం, మాటలు, పాటలు రాజశ్రీ.

రాజ్ కపూర్ చిత్రంలో భానుమతి

రాజ్‌కపూర్ తీస్తున్న "మేరా నామ్ జోకర్"లో వర్మ శ్రీ భానుమతి ఒక ముఖ్య పాత్రను ధరిస్తున్నది. పదహేను సంవత్సరాల క్రితం జెమినీ వారి "మంగళ"లో మొదటిసారిగా భానుమతి హిందీ చలన చిత్ర జగతికి "అరుగు పెట్టింది. సిమ్మటి "సంసేర్" "రాణి", "చండీరాణి" హిందీ చిత్రాలలో ఆమె నటించింది, ఆ తరువాత ఆమెకు హిందీ చిత్రాలలో నటించడానికి అవకాశాలెన్ని వచ్చినా ఆమె అంగీకరించలేదు.

[illegible] త్ర"

కొత్త పక్షపత్రిక

హైదరాబాద్‌నుంచి వెలువడే కొత్త సినిమా పక్షపత్రిక "సినీజగత" మా కార్యాలయం చేరింది. దినపత్రిక సైజులో, ఆకర్షణీయమైన కళాత్మకతతో వున్న ఈ పత్రిక తెలుగు ఫిలిం ఇన్డస్ట్రీలో కొత్తదనాలను పెట్టగలదని ఆశించవచ్చు. ఈ పత్రిక సంపాదకులు శ్రీ వేమూరిపల్లి కోదండరావు, దీనికి మొన్న మే 24 వ శేదీన "నటరత్న" శ్రీ ఎన్. టి. రామారావు ప్రారంభోత్సవం చేశారు.

లడకా లడకీ

బ్యూటీ ఫిలిమ్స్ వారు కిశోర్‌కుమార్, ముంతాజ్, జ. ఎస్. తోహార్, లక్ష్మీబాయి, రాజ్ మెహరా, టున్‌టున్, అమితాభ్‌బచ్చన్, సుజీత్‌కుమార్ మున్నగు వారితో సోమ్ హన్నార్ దర్శకత్వాన నిర్మించిన హిందీ చిత్రం "లడకా లడకీ" త్వరలో పద్మా పిక్చర్స్ వారి ద్వారా ఆంధ్రలో విడుదల కానున్నది. కథ, స్క్రీన్ ప్లే; మాటలు హర్ గోవింద్, రాజేంద్ర కిషన్ పాటలు వ్రాసిన ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మదన్ మోహన్.

"మా అన్నయ్య" లో శివాజీ గణేశన్, భారతి

బొంబాయి సినిమా లేఖ

రూపాయి విలువ తగ్గింపువల్ల ఫిల్మ్ పరిశ్రమకూడా బాగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. సినీపరిశ్రమ మనుగడ ప్రస్తుతం దిగుమతులపై ఆధారపడి వున్నందు వల్ల రూపాయి విలువ తగ్గింపు ప్రభావం దీనిపై బాగా పడింది. మురిఫిల్మ్, పరికరాలు, ప్రొడక్షన్ సామాగ్రి తదితర అత్యవసర వస్తువులన్నీ విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది.

రూపాయి విలువ తగ్గింపువల్ల ఈ వస్తువుల ధరలు 40 శాతం పెరిగాయి.

1980వ సంవత్సరంలో అదనంగా విధించిన దిగుమతి, ఎక్సైజ్ సుంకాలవల్ల అతిశయంతో సతమత మవుతున్న సినిమా పరిశ్రమకు రూపాయి విలువ తగ్గింపు దర్శ గొడ్డలిపెట్టు వంటిది.

ఎగుమతుల అభివృద్ధి పథకంకింద మన దేశంలో ఇప్పుడు కలర్ ఫిల్మ్‌లను తయారు చేస్తున్నారు. కాని ఇప్పుడు ఆ ఎగుమతుల అభివృద్ధిపథకాన్ని పూర్తిగా రద్దుచేయడం వల్ల పరిశ్రమ పట్టిక సుమారు క్లిష్టంగా తయారయింది, బ్లాక్ అండ్ వైట్ చిత్రాల కన్న కలర్‌లో తీసిన చిత్రాలు బాగా హిట్ అయి ఎక్కువ ఆదాయం రావడానికి దోహదంచేస్తున్న విషయం అందరికీ విదితమే. అసలే అరవవు వస్తులభారంతో మగ్గిపోతున్న ఫిల్మ్ పరిశ్రమకు ఈ చర్య మూలిగే నక్కపై తాటికాయ పడినట్టు"గా అయింది.

ఇందువల్ల ప్రస్తుతం కలర్ చిత్రాల నిర్మాణం అపివేయడం జరుగగలదు. ఇదంతా పరిస్థితి యథాతథంగా ప్రభుత్వం ఏదో మార్పును సూచించే వరకు వీరి పరిస్థితి ఇంతే.

ఫిల్మ్ పరిశ్రమలో పూర్తిగా నష్టపర్చ ఏర్పడింది.

ఫిలిం ఫెస్టివల్స్

యూరప్ దేశాలలో ఫిలింఫెస్టివల్స్ జరిగే సమయం ఇదే. సర్వసాధారణంగా ఫిల్మ్ పరిశ్రమలోని ప్రతివారు యూరప్ ఫెస్టివల్స్‌లో పాల్గొనడానికి మంచి ఆసక్తితో వుంటారు.

కాని ఈ సంవత్సరం ఫిల్మ్ పరిశ్రమలో అలాంటి వాతావరణం కనిపించడంలేదు. ఫెస్టివల్‌లో పాల్గొనడానికి అంతగా సుముఖత ఎక్కడా కానవడంలేదు.

బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌నుంచి శ్రీ దేవ్ ఆనంద్ తన చిత్రం "గైడ్"ను విరమింపజేసుకున్నారు. అదే విధంగా అనిల్ చౌధురి కూడా "మమత" చిత్రాన్ని పంపడంలేదు సత్యజిత్‌రాయ్ మాత్రం తన చిత్రం "నాయక్"ను ఫెస్టివల్‌కు పంపుకున్నారు.

బెర్లిన్‌లో సత్యజిత్‌రాయ్ ప్రతిభ ఒకేసారి అనేక రూపాలు బాగా ఆరాధిస్తారు. జర్మన్ పిలిమ్ పరిశ్రమకు విలయమైన జూపాలస్ట్ అవరణలో సత్యజిత్‌రాయ్ విగ్రహాన్ని బెర్లిన్ ప్రజలు ప్రతిష్ఠాపించినా మనం ఆశ్చర్యపడవలసిన్నదేమీ లేదు.

వెనిస్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు "అతిథి", లొకార్నోలో జరిగే ఫెస్టివల్‌కు గాత్రపతకర్ణపతకం పొందిన "పరిమిత" ను పంపుతున్నారు.

"పరిమిత"నవల అంతర్జాతీయ ఖ్యాతి గడించింది. చిత్రానికికూడా దేశంలో అత్యుత్తమ బహుమతి లభించింది. అటువంటి చిత్రాన్ని అసామాన్య చిత్రాలలో పాల్గొనే లొకార్నో ఫెస్టివల్‌కు పంపడం అందరికీ ఆశ్చర్యాన్ని కలుగజేస్తున్నది.

రాజశ్రీ, అమితాల వివాహం ?

భారతీయ చలనచిత్ర రంగంలోని ఇద్దరు కథానాయికలు త్వరలోనే శ్రీమతులు కానున్నట్టు వార్తలు వినవస్తున్నాయి. ప్రఖ్యాత సినీ దర్శకుడు శ్రీ కాంతారావు కుమార్తె రాజశ్రీ ఒక అమెరికన్ కోటీశ్వరుడితో ప్రేమలో పడ్డట్టు తెలుస్తున్నది. అమెరికన్ చెన్నను క్రీడాకారుని వివాహమాడే ప్రయత్నంలో అమితా వున్నదట.

అయితే మెహమూద్ మాత్రం ఈ విషయంలో వారిద్దరికన్నా కాస్త పై చేయి అనిపించారు. పాపిలారి "ఎరౌండ్ ది వరల్డ్" సినిమా చిత్రీకరణకు విదేశాలకువెళ్ళిన సందర్భంగా, ఆ బృందంలోని సభ్యుడు మెహమూద్ ఒక అమెరికన్ యువతిని దక్కాపెళ్ళి చేసుకొని ఇండియాకు తీసుకు వచ్చేశారు.

రేడియో సీలన్

భారత చలనచిత్ర నిర్మాతల సంఘం, ప్రొడ్యూసర్స్ గిల్డులు సంయుక్తంగా ఎంతో వ్యయప్రయాసతో కనిపెట్టిన సినీ పరిశ్రమ

—ఎల్. పి. రావు

చంద్రస్మృతి

పదమూడు సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా కొచ్చిన్నారి కూచిపూడికి చెందిన శ్రీ తోట్టుపల్లి సీతారామయ్యగారి వద్ద అతి సంవత్సరాలపాటు అభ్యాసంచేసి, నాట్యకళలో పెద్ద పాండిత్యాలలో విద్యార్థులను పదికాలపు గ్రంథాలు చదువుకున్నవారి చదువులు పొందుతున్నది.

ఇటీవల కొత్తగూడెం థర్మల్ స్టేషన్ కు చెందిన కమిళ సమాజం వారు ఏర్పాటుచేసిన ప్రదర్శనలో చంద్రస్మృతి "కలలింపు" మాదగానే, గ్రామ పట్టణాలకు జపాన్ మిదుమాలు యుగము కంటెపి ఇంటర్వల్ మరల అలంపుతో మొదలు పెట్టించి, ఇంగ్లీష్ రామ్ టరీతో మొత్తం రెండున్నర గంటల నిడివిగల నర్తనచిత్రంగా తీసుకున్నారు.

చిరంజీవి చంద్రస్మృతి "కనిరాజు" తిరుపతేశ రామస్వామి మనుమరాలు. విజయవాడలో ఆర్కా ఆటోమొబైల్స్ యజమాని శ్రీ గోకులచంద్ ప్రథమ పుత్రి; ఆంధ్ర రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ రైట్రాయ్ శ్రీ కొమ్మిల్లి సుబ్బారావు దౌహిత్రి.

చంద్రస్మృతి నాట్యాలకు శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు వ్యాఖ్యాన సమకూరుస్తారు.

"సినిమా బేరం"

శ్రీ విడియార్ చంద్రశేఖరరావు వ్రాసిన "సినిమాబేరం"అనే ఈ నాటికను పుట్టపర్తిలో ఎల్.ఐ.సి.ఎంప్లాయీస్ కోర్స్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవ సందర్భంగా మొన్న ఫెస్టివల్‌వారు ప్రదర్శించారు హాస్యంతోను, సస్పెన్స్‌తోను నాటిక వినోదం కలిగించింది.

పేదరికాలరావుగా శ్రీ సిహెచ్. ఎల్. ఎన్. రంగారావు, లంబూరావుగా శ్రీ కె. ఎస్. రామచంద్రమూర్తి, కవిగా శ్రీ వై. పి. కర్, దేవయ్యగా శ్రీ సూరవనేని రాధాకృష్ణారావు, సువర్ణగా కుమారి బి. విజయలక్ష్మి తమ నోజ్జంగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

శ్రీ సూరవనేని రాధాకృష్ణారావు దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శనకు ఎల్ ఐ సి. అసిస్టెంట్ డివిజనల్ మేనేజరు శ్రీ యర్రమిల్లి నారాయణరావు అధ్యక్షత వహించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జూన్ 30 వ శేదీన తిరుపతేంద్రం సందర్శించినపుడు అమెకు పౌరసన్మానం జరపాలన్న ప్రతిపాదనను అక్కడ మెజారిటీతో కార్పొరేషన్ కౌన్సిల్ ఆమోదించింది.

వర్ధమాన నటకి

విజయవాడలో సినిమాలు

విజయలక్ష్మి	"[illegible]"
పటోడా	"పాడుకా [illegible]"
లక్ష్మీటాకీస్	"వసంతి"
బైహండ్	"అగ్ని బాణం"
సర్దార్లకాలుందిరం	"శ్రీ ఆంధ్రమహా [illegible]"
అలంకార్	"పంచాగోలంకా"
శ్రీరామమహల్	"ది లాస్ట్ వేస్ ఆఫ్ గుర్రమా"
శ్రీమహల్	"మేరె లాల్"
సరస్వతి	"మొహబ్బత్ జిందగీహై"
మారుతి	"మంగళసూత్రం"
శ్రీనివాస్	"మాయాబజార్"
రాజకుమారి	"పొట్టిప్లీడరు"
రామాటాకీస్	"పరమానందయ్య శిష్యులకథ"
నవరంగ్	"[illegible] 617 మిస్ట్ బ్లడీమేరీ"
ఈశ్వరమహల్	"అనగా అనగా బంగారాజు"
ఉద్యానమహల్(పటమట)	"మాంగల్యబలం"

ఆంధ్రప్రదేశ్ జనసంఘం పార్లమెంటరీ బోర్డు సమావేశం

విజయవాడ, జూన్ 24—ఈ నెల 28, 29 తేదీలలో ఆంధ్రప్రదేశ్ జనసంఘం పార్లమెంటరీ బోర్డు సమావేశం అఖిలభారత జనసంఘం వైస్-ప్రెసిడెంటు శ్రీ జాఫూ యజ్ఞనారాయణ అధ్యక్షతన గుంటూరులో జరుగుతుందని, రాసున్న జనరల్ ఎన్నికలలో పోటీచేయవలసిన జనసంఘం అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తారని, స్వతంత్ర పార్టీ తదితర జాతీయ ప్రతిపక్షాలతో ఎన్నికల పొత్తులను గురించి కూడా చర్చింపగలరని కేంద్ర సహాయ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు తెలియచేశారు.

శ్రీ బలరాజ్ మధోక్ ఆంధ్రప్రదేశ్ పర్యటన

విజయవాడ, జూన్ 24—అఖిలభారత జనసంఘం అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్ 25వ తేదీ నుంచి ఈ కింది కేంద్రాలలో పర్యటిస్తారని, ఈ సందర్భంలో అయనకు ఎన్నికల నిధి సమర్పించి, సత్కరిస్తారని కేంద్ర సహాయ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ప్రకటించారు: 25వ తేదీన ఏలూరు, 26వ తేదీన తెనాలి 27వ తేదీన ఒంగోలు కార్యక్రమాలలో శ్రీ మధోక్ పాల్గొంటారు. రాజమండ్రి, అనకాపల్లి, శ్రీకాకుళంలో ఆగస్టు నెల రెండవ వారంలో అయన పర్యటిస్తారు.

కాకినాడలో ప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ సభలు

హైదరాబాద్, జూన్ 24—ప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ సభలు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో 25,26 తేదీలలో జరుగుతాయి.

అఖిలభారత రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యులు శ్రీ బోగిరెడ్ సభలకు ప్రారంభోత్సవం చేస్తారు.

సింహాచల దేవస్థానం రాబడి

విజయనగరం, జూన్ 24—సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానానికి గత నెలలో ఈ కింది విధంగా రాబడి వచ్చినట్టు: దేవస్థానానికి రు. 1,03,864-28, రథమాదాయ ద్వారా: రు. 49,613-09, సర్వీస్ టైమన్ ద్వారా: రు. 84,273-13, మొత్తం: 2,37,461-10 రు.

జనసేవ రెడ్‌క్రాస్ సొసైటి కానుకగా ఎనిమిది వేల టన్నుల ఎరువులను మద్రాసులోని జనసేవ కన్సర్న్ - జనరల్ శ్రీ టి. కొక్కిలా సొసైటి 24 వ శేదీన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి మద్రాసులో అధ్యక్షులకి అందజేసిన్నట్టు మద్రాసు వార్త.

శ్రీ సీతారామాంజనేయ పిక్చర్స్‌వారి "సంగీతలక్ష్మి" చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీమతి జమున

"శ్రీకృష్ణతులాభారం"సెట్టుపై సత్యభామా రుక్మిణి సు (జమున, అంజలి) తూస్తున్న నిర్మాత శ్రీ డి. రామానాయుడు



వీగల్ ఇంజన్లు

లైట్ వెయిట్ ఇండస్ట్రియల్ పెట్రోల్ కిరోసిన్ ఇంజన్లు మూడు సైజులలో

2 హెచ్. పి., 4 హెచ్. పి. & 7 హెచ్. పి.

అగ్రికల్చరల్ పంపులు, జనరేటర్లు, స్ప్రేయర్లు, కంప్రెసర్స్ పైప్‌లైట్స్, కాంక్రీట్ మిక్సర్స్ మరియూ ఇంకా అనేకవాటి

ఏ లైట్ వెయిట్ ఇంజన్ 76 సిసి-3 హెచ్. పి. 5500 ఆర్.పి.యం. నావేర్ స్ప్రేయర్స్

తయారు చేయువారు

వీగల్ ఇంజన్స్ & ఇంజనీరింగ్ లిమిటెడ్ 31, చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా-12.

సేల్స్: M/S ఆర్. ఆర్. ఓస్వాల్, పీలూరు రోడ్, విజయవాడ-2.

రాయలసీమ పట్ల ప్రధాని సానుభూతి

దుర్భిక్షనివారణ పథకాల సందర్భంలో తగు ప్రాధాన్యమివ్వగలమని హామీ

కడపలో శ్రీమతి ఇందిరకు ఘనస్వాగతం

["ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి] కడప, జూన్ 24 —

దుర్భిక్ష నివారణకు రూపొందించే పథకాలలో రాయలసీమకు అధిక ప్రాధాన్యం వుండగలదని, అయితే ఎంత మొత్తాన్ని సహాయం చేయగలమో తాను చెప్పజాలనని నేడిక్కడ శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు

దక్షిణాది రాష్ట్రాలలో జలమ నిర్మూలనకు జాతీయ ప్రణాళికలో భాగంగా ప్రాంతీయ ప్రణాళికను రూపొందించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాని శ్రీమతి గాంధిని అభ్యర్థించారు.

చతుర్థ పంచవర్షప్రణాళిక ఇంకా తుదిరూపు మివ్వవలసివుండటంవల్ల రాయలసీమలో దుర్భిక్ష నివారణ పథకాలకు ఏ మేరకు సహాయం అందించగలరో చెప్పడం సాధ్యపడదని ఆమె అన్నారు.

ప్రణాళికను రూపొందించేటప్పుడు లాభకరమైన వివరాలు ముఖ్యమని ఆమె అన్నారు కొన్ని పథకాలను వత్వరగా చేపట్టగలనని అవసరం కలదని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

తగినన్ని వనరులను సమీకరించడం క్లిష్టమైన కార్యమైనా ఈ ఏడాది కొత్త ప్రాజెక్టులను చేపట్టడం సాధ్యపడదని ప్రధాని స్పష్టం చేశారు.

రాయలసీమలో తాను ఈనాడు చూసిన దృశ్యాలు తనను కదిలించివేసినవని ఆమె అన్నారు.

ప్రజల కష్టాలను తొలగించడానికి మరింత సహాయంచేసే స్థితిలో ప్రభుత్వం లేనందున విచారంతో తన హృదయం బరువెక్కినదని ప్రధాని అన్నారు.

రాయలసీమ ప్రజల చిత్తస్థైర్యాన్ని శ్రీమతి గాంధి ప్రశంసిస్తూ, ఈ కష్టాలన్నీ ప్రజలు నిస్పృహ చెందరాదని ఉద్బోధించారు.

రాయలసీమ ప్రజలు దేశభక్తితో, పట్టుదలతో కష్టజీవి వుండున్నారని, లేకపోతే ఇలా పరిస్థితి మరింత విషమంగా వుండేదని ప్రవేశ కాంగ్రెసు అధ్యక్షుడు అంతకు ముందు చేసిన ప్రసంగాన్ని గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ ఈ కష్టాలన్నీ ప్రజలు నిస్పృహ చెందరాదని ఉద్బోధించారు.

దౌర్జన్య చర్యలు, ఆందోళనలు దుర్భిక్షాన్ని అధిగమించడానికి, ప్రజలు తమ కష్టాలను అధిగమించడానికి కాయకష్టాలతో కృషి చేయాలని ఆమె ఉద్బోధించారు.

దుర్భిక్షనివారణకు జాతీయపథకం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వాగతం చెబుతూ దక్షిణాది రాష్ట్రాలలో దాదాపు లక్ష తడలపుష్కల ప్రాంతంలో 250 లక్షలమంది జనానికి తరచుగా కరవు వస్తున్నారని, ఈ ప్రాంతంలో దుర్భిక్ష నివారణకు జాతీయ ప్రణాళికలో భాగంగా ప్రాంతీయ ప్రణాళికను రూపొందించాలని సూచించారు.

ఈ విషయమై చర్చలకు ప్లానింగ్ కమిషన్, ఆయా రాష్ట్రాల ముఖ్యుల సమావేశాన్ని ప్రధాని ఇందిర ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

జాతీయ పథకాన్ని చేపట్టిన వత్సరంలో మొగ్గమ్మలో వర్షపాటి పథకాలను కూడా చేపట్టవచ్చునని ఆయన అన్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు రెండవ దశను, సోమశిల ప్రాజెక్టును కేంద్రం ఆమోదించాలని ఆయన అన్నారు గండికోట ప్రాజెక్టును గురించి ముఖ్యమంత్రి చెబుతూ ఇది కడప జిల్లాకు అత్యంత ప్రధానమైనదని అన్నారు

సోమశిల ప్రాజెక్టు

సోమశిల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడానికి కేంద్రం సిద్ధంగా వున్నదని ఆయన అన్నారు. ఇప్పటికిరుకు దాని నిర్మాణానికి అడ్డుగోడగా వున్న సాంకేతికపైన చిక్కులు తొలగిపోయినవని. అనంతర ఎత్తు తగ్గించడంతో కడపజిల్లాలో ముంగిపోయే ప్రాంతం విస్తీర్ణం తగ్గిపోగలదని ఆయన అన్నారు.

జనాభాకి గురిపెట్టండి

జిల్లాలకు బృహత్తర ప్రణాళిక జనాభాకి తగ్గట్టు జిల్లాలకు. మైనరు ఇరిగేషన్ పథకాలకు బృహత్తర ప్రణాళికను రూపొందించాలని ఆయన సూచించారు

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ అమాయకులైన రాయలసీమ ప్రజలకు భగవంతుడివల్ల తమ నాయకులవల్ల విశ్వాసం తగ్గలదని అన్నారు.

పంచ వంత్సరాల క్రితం క్షోరియా రాజీ చేసినట్టు దుర్భిక్ష నివారణకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తగు చర్యలు తీసుకొనగలరన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

డాక్టర్ కె.ఎల్. రావు ప్రసంగం

తుంగభద్ర ఎగువకాల్వ రెండవ దశను మంజూరుచేయాలని కేంద్రం ఆతురత చెందుతున్నదని కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు. ఈ సమస్యపై విమానంలో ఆలూరు ప్రధాని ఇందిరతో చర్చలు జరిపాము.

తుంగభద్ర ఎగువ కాల్వ రెండవ దశను ఆంధ్రప్రదేశ్ ఈవరకే తన ప్రతిపాదనలను పంపివేయలేదని మైసూరు ఇంకా ప్రతిపాదనలు పంపలేదని ఆయన అన్నారు. దాన్ని వత్సర ప్రణాళికలో మంజూరు చేయాలని ఆయన చెప్పారు.

కడపజిల్లా పరిషత్తు అధ్యక్షుని స్వాగతం

కడపజిల్లా పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి అయిదు రాయలసీమ జిల్లాల పరిషత్తుల అధ్యక్షుల తరపున ప్రధాని ఇందిరా గాంధికి స్వాగత పత్రం సమర్పించారు.

జనాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి కొన్ని సూచనలు చేస్తూ ఆయన ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ సభలో శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి కూడా ప్రసంగించారు.

కడపలో ప్రధానికి ఘనస్వాగతం

వరంగల్‌నుంచి నేడు సాయంత్రం ఇక్కడకు వచ్చిన ప్రధాని ఇందిరా గాంధికి విమానాశ్రయంలో కొన్నివేలమంది ప్రజలు ఘనస్వాగతం చెప్పారు.

విమానాశ్రయం నుంచి కారులో శ్రీమతి ఇందిరా గాంధి పట్టణానికి వస్తుండగా అయిదుమైళ్ళ పొడవున రోడ్డుకు ఇరువైపుల ప్రజలు నిలబడి సుదీర్ఘ హర్షధ్వానాలు తెలిపారు. కొన్నిచోట్ల ఆమె కారు నుంచికూడ దిగి ప్రజల వద్దకు వెళ్ళారు.

గన్నవరం విమానాశ్రయంవద్ద ప్రధానికి మంత్రులు శ్రీ చెన్నారెడ్డి, శ్రీ టి. వి. రామారావు, శ్రీ. ఎం ఆర్. అప్పారావు, శ్రీ శివరామప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ జాన్ ప్రభృతులు స్వాగతం ఇచ్చినప్పటి ఫొటో

ఇండియాకు అమెరికా అహారధాన్యాలు

వాషింగ్టన్ అధికారుల వివరణ

వాషింగ్టన్, జూన్ 24 — వాతావరణం అనుకూలిస్తే వచ్చే ఏడాదినుంచి ఇండియాకు ఆహార సరఫరా సరవరా మామూలుగా ఉపగుతుందని అమెరికా వ్యవసాయ శాఖాధికారులు నేడిక్కడ చెప్పారు.

మామూలుగా ఇండియాకు అమెరికా ఏడాదికి 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్నది.

ఈ ఏడాది ఇండియాకు అమెరికా మొత్తం కోటి టన్నుల ఆహారధాన్యాలు సరఫరా చేస్తుంది.

వినియోగదారుల ప్రాథమిక కోపరేటివ్ స్టోరులు

దేశవ్యాప్తంగా 1347 ఏర్పాటు చేయాలని సహకార శాఖాధికారుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 24 —

దేశంలో 1347 వినియోగదారుల ప్రాథమిక కోపరేటివ్ స్టోరులు, 43 డిపార్ట్‌మెంటల్ స్టోరులు, 37 హోల్‌సేల్ కోపరేటివ్ స్టోరులను కొత్తగా ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన పథకాలను ఇక్కడ నేటితో ముగిసిన సహకారశాఖ అధికారుల సమావేశంలో ఆమోదించారు.

కోపరేటివ్ స్టోరులు ఒక రక్షణ శ్రేణి వలెనే పనిచేస్తాయని కాకుండా నూతన పంథాలో సమర్థంగా కార్యనిర్వహణ జరగాలన్న అభిప్రాయాన్ని కలిగించాలని ఆయన అన్నారు.

దేశంలోని పట్టణ ప్రాంతాల జనాభాలో 2) శాతం, ఒక దాయ కర్గంలో నూటికి మూడు శాతం వారిని ఈ కార్యక్రమం కిందకు తీసుకురావడమే ఈ పథకాల ముఖ్యోద్దేశం.

వినియోగదారుల కోపరేటివ్ స్టోరులు నిర్వహణ అంతా వ్యాపార పద్ధతిలో జరగాలని, దుకాణాలు, తక్కిన సంస్థల నిర్వహణనంచి స్టోరులను విడిపోయేలా సమావేశం సిఫారసు చేసింది.

వినియోగదారుల కోపరేటివ్ స్టోరులకు నిత్యావసరవస్తువులు సరఫరాకు కేంద్ర సరఫరా, కొనుగోలు సంస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగా సమావేశ హర్షం వ్యక్తం చేసింది

హోల్‌సేల్ కోపరేటివ్ స్టోరులు తమకు కావలసిన డబ్బు నుంచి కోపరేటివ్ బ్యాంకులనుంచి తెచ్చుకొనాలని సమావేశం సిఫారసు చేసింది. కోపరేటివ్ బ్యాంకులు అధ్యక్షులు వ్యక్తులు వద్దకు వున్నట్టు సేల్ బ్యాంకు నుంచి గ్యారంటీ పథకం కింద ఋణాలు, అధ్యక్షులు తెచ్చుకోవాలని సమావేశంలో సిఫారసు చేశారు.

వినియోగదారుల కోపరేటివ్ స్టోరులను విస్తరించే కార్యక్రమంపైన తుది నిర్ణయాన్ని అన్నాం, ఒరిస్సా, జమ్మూ, కాశ్మీరు రాష్ట్రాలలో స్థాపించే కోపరేటివ్ స్టోరులకు అవసరంగా పైవిధంగా కోపరేటివ్ స్టోరులను డిపార్ట్‌మెంటల్ స్టోరులను నెలకొల్పడానికి నిర్ణయించారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ సమావేశంలో ప్రసంగిస్తూ త్రిపుర దర్శనద్వారా నిత్యావసర వస్తువులు దరలు అదుపులో వుండడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు.

వక్రమ దరలకు నిత్యావసర వస్తువులను పంపిణీచేయడం, నిత్యోపయోగానికి నిత్యావసర వస్తువులను అధికంగా లభ్యం చేయడం, అక్రమ వ్యాపారం చేసేవారిపై తగిన చర్యలు తీసుకోవడం— ఈ మూడు దర్శనద్వారా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడాన్ని సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

"ఇండియా నుంచి ఏ ప్రాంతం వేర్పాటుకు సమ్మతించబడ్డ"

—కేంద్రమంత్రి శ్రీ పాథక్ స్పష్టీకరణ

మసూరీ, జూన్ 24 —

ఇండియన్ యూనియన్ నుంచి ఏ ప్రాంతం వేర్పాటుకు సమ్మతించబోమని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పాథక్ నేడిక్కడ స్పష్టం చేశారు.

ఫెడరల్ యూనియన్ నుంచి వేర్పడ రాష్ట్రం వేర్పాటుకు సమ్మతించినట్టు ఇంతవరకు ప్రపంచ చరిత్రలో లేదని, అటువంటి ఎన్నికనుకూడా దానిలో అనుమతించడం జరగదని ఆయన తెలిపారు.

మసూరీ రోటరీ క్లబ్‌లో ప్రసంగిస్తూ శ్రీ పాథక్ పైవిధంగా అన్నారు.

ఇండియన్ యూనియన్‌నుంచి ప్రాంతాలు వేర్పాటు కార్యక్రమాలను నిషేధిస్తూ ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సును ఇండియన్ యూనియన్ సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను కాపాడడానికి ఇవ్వడం అమలు జేయడం జరిగిందని శ్రీ పాథక్ పేర్కొన్నారు.

అధికారంలోవున్న పార్టీ వ్యవహారాలను దెబ్బతీయడానికి తమ అర్జీనెన్నును జారీ చేసిందన్న వాదన ప్రాతిపదికపై ఈ ఆర్డినెన్సు తప్పనిసరిచేయాలని ఎవరైనా సూచిస్తే, దాని వాదన సమర్థనీయమేనని శ్రీ పాథక్ అన్నారు.

పై ఆర్డినెన్సు విషయంలో ఎట్టి భేదాభిప్రాయాలు లేవని అయన అన్నారు.

పేద గిరిజనులకు ముగ్గురి దుర్మరణం

వరంగల్ జిల్లా గ్రామంలో

హైదరాబాద్, జూన్ 24 — వరంగల్ జిల్లాలోని ఒక గ్రామానికి సమీపంలోనున్న బండి తండాపై విల్లు విసుగు పడినందుకు నేడిక్కడకు వార్త అందినది.

వాల్కాట్ విపరీయత్నం

(1 వ పేజీ తరువాయి)

ఆ ఇద్దరు పైలట్లు స్పెషల్ యుద్ధ నౌకా మీదనుంచి దాదాపు 18 అడుగుల కింద వున్న పసిఫిక్ పైకి పురికి జెయిల్ అడివ నేవల్ సూపరింటెండెంట్ అనీను దాటమీదకు ఎక్కడానికి ప్రయత్నిస్తుండగా లేన్స్‌నాయక్ పెడుమాళ్ చూచినట్టు ఆరోపణ తెల్పుతున్నది.

లేన్స్‌నాయక్ వెనువెంటనే ప్రమాదాన్ని సూచించే గంటను మోగించి డ్యూటీలో వున్న జెయిల్ పోలీస్ అపీసర్లను పిలిచి తనవంటికి ఆ ఇద్దరు విదేశస్థుల ప్రహరీగోడ వెనువలి వైపున చేరుకున్నారన అక్కడికి దగ్గరలోనే గం ఒక షెడ్‌లో వున్న పోలీసు కాన్‌స్టేబుల్స్ వారిపై రాళ్లు విసిరి, క్రిందకు దూకకుండా నివారించారని తెలియవచ్చింది

ఆ లోపల జెయిల్ సూపరింటెండెంట్ పోలీస్ అధికారులతో సహా అక్కడి వచ్చాడు

తమ ప్రయత్నం విఫలం కావడంతూంచి పైన జాతీయుడైన డాంక్ దాటమీద నుంచి జెయిల్ అడివనల్ సూపరింటెండెంట్ అనీనుమీదకు దూకారట.

అమెరికన్ దేశస్థులయిన వాల్కాట్ కిందకు దిగడానికి నిరాకరించాడు. జెయిల్ ఇక అనధికారికంగా వార్డర్లుగా వున్న కొందరికి ఇచ్చినవిధ్ అతనిని పట్టుకొనడానికి పంపారు.

అతడు ఎదురుతిరగగా, తగినంత బలాన్ని ఉపయోగించి అదుపులో పెట్టగలిగారు.

ఈ సంఘటన గురించి మరింతగా దర్యాప్తు జరపగా, పై తప్పు వరుసగా టాలలో ఒక దానిని వాల్కాట్ కోసివేసి కొంగి చిక్కట్టు తెలియవచ్చింది. అతడు పసిఫిక్‌ను పట్టుకుని భరణం పైభాగానికి ఎక్కినాడట.

స్పెషల్ యార్డుకు చెందిన కోర్టుయార్డ్‌లో వున్న డాంక్ కూడా వాల్కాట్‌తో కలిసాడు.

రాత్రిదుష్వప్నంవల్ల గాయపడిన ఇద్దరు పైలట్లకు జెయిల్ మెడికల్ ఆఫీసర్ చికిత్స జరిపారు.

ఆ ఇద్దరిని ప్రస్తుతం పెర్ల్‌హార్బర్ నేవల్ హాస్పిటల్‌కు పంపారు. జెయిల్ నుంచి పారిపోవడానికి యత్నించినట్టు వారిపై కేసులు రిజిస్టర్ చేశారు.

కేసుల విచారణ వాయిదా

చేయల్ హెయిల్ వాల్కాట్, జీన్ డాంక్‌పై ఆరోపించిన కేసుల విచారణ నేడు జీన్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ వి. బంగారయ్య జూలై రెండవ తేదీకి వాయిదా వేశారు.

కేరళరాష్ట్రంలో ఉపాధ్యాయులసమ్మె విరమణ

కార్యాచరణ సమితి కన్వీనర్ ప్రకటన

త్రివేంద్రం, జూన్ 24 — కేరళలోని ఉపాధ్యాయులు సమ్మె విరమించనున్నారని, సోమవారంనుంచి ఉపాధ్యాయులు మామూలుగా స్కూళ్ళకు హాజరు కాగలరని ఉపాధ్యాయుల సంఘం కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ జార్జి థామస్ నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రంలోని 1210 ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు సోమవారంనాడు తిరిగి తెరవబడతాయని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ పి. కె. అబ్దుల్లా పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

సమ్మెచేయడానికి ఉపాధ్యాయులు నిర్ణయించిన దృష్ట్యా జూన్ 22 వతేదీ నుంచి తరగతి గదులు మూసివేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇందిరా గాంధికి ఘనస్వాగతం

(1 వ పేజీ తరువాయి)

ప్రధానితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర విద్యాశాఖ, విద్యుచ్ఛక్తి శాఖ సహాయమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, డాక్టర్ పి. వేణుగోపాలరెడ్డి శ్రీ తిమ్మారెడ్డి, మంత్రి శ్రీ పి. వి. జంగారెడ్డి పులు కూడా అనేకమంది వచ్చారు.

విమానాశ్రయానికి వచ్చిన కొనవర్గాలను, అధికారులు, అనధికార ప్రముఖులను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానికి పరిచయం చేశారు.

కాంగ్రెసు తదితర ప్రధానమంత్రుల తరపున శ్రీమతి గాంధికి పూలమాలలు సమర్పించారు.

గన్నవరం నుంచి విజయవాడకు వచ్చే 12 మైళ్ళ పొడవున రోడ్డుపైన వేలాది ప్రజలు రోడ్డు కిరువైపుల బారులుతీరి నిలబడి హర్షధ్వానాలతో ప్రధానికి స్వాగతం చెప్పారు. వీరిలో స్త్రీలు, పిల్లలు కూడా పెద్దగా వున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి తాపులేని కారులో నిలబడి, ముకుళిత హస్తాలతో ప్రజలకు నమస్కరిస్తూ వెళ్ళారు.

రాజమండ్రిలో ఆ రోజు రాత్రి ఆమె విశ్రాంతి తీసుకున్నారు.

ఆదమ్ మాలిక్ ఢిల్లీ సందర్శన

జూలై 22 వ తేదీన సంభవమట

న్యూఢిల్లీ జూన్ 24 — ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ ఆదమ్ మాలిక్ జూలై 22 వ తేదీన ఇండియా సందర్శిస్తారని అధికార ప్రతినిధి చెప్పారు మనిస్కోనుంచి స్వదేశం తిరిగి వెడుతూ ఇక్కడకు వచ్చి ఒకటి రెండు రోజులు వుండవచ్చునని ఆయన వివరించారు.

ఇందిరా గాంధికి ఘనస్వాగతం

(1 వ పేజీ తరువాయి)

ప్రధానితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర విద్యాశాఖ, విద్యుచ్ఛక్తి శాఖ సహాయమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, డాక్టర్ పి. వేణుగోపాలరెడ్డి శ్రీ తిమ్మారెడ్డి, మంత్రి శ్రీ పి. వి. జంగారెడ్డి పులు కూడా అనేకమంది వచ్చారు.

విమానాశ్రయానికి వచ్చిన కొనవర్గాలను, అధికారులు, అనధికార ప్రముఖులను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధానికి పరిచయం చేశారు.

కాంగ్రెసు తదితర ప్రధానమంత్రుల తరపున శ్రీమతి గాంధికి పూలమాలలు సమర్పించారు.

గన్నవరం నుంచి విజయవాడకు వచ్చే 12 మైళ్ళ పొడవున రోడ్డుపైన వేలాది ప్రజలు రోడ్డు కిరువైపుల బారులుతీరి నిలబడి హర్షధ్వానాలతో ప్రధానికి స్వాగతం చెప్పారు. వీరిలో స్త్రీలు, పిల్లలు కూడా పెద్దగా వున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి తాపులేని కారులో నిలబడి, ముకుళిత హస్తాలతో ప్రజలకు నమస్కరిస్తూ వెళ్ళారు.

రాజమండ్రిలో ఆ రోజు రాత్రి ఆమె విశ్రాంతి తీసుకున్నారు.

వరంగల్లులో బందోబస్తు ఏర్పాట్లలో లోపాలు

ప్రధానికి సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

వరంగల్, జూన్ 24 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పర్యటన సందర్భంలో పట్టణంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చాలా అధ్వాన్నంగా వున్నది. అందువల్ల ప్రధానిని చూడడానికి వచ్చిన ప్రజలు పెద్ద అసౌకర్యాలకు లోనయ్యారు. బందోబస్తు ఏర్పాటు చేయడంలో పోలీసులు కనబరచిన అనుభవరాహిత్యం వల్ల మమ్మూరు విమానాశ్రయం వద్ద ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు సౌకర్యం కలిగింది.

నడకకు వచ్చిన అస్వస్థులకు గాని, వృద్ధులకు గాని ఇచ్చిన గుర్తింపు పత్రాలను లెక్కచేయకుండా పోలీసులు దాడిచేసి వచ్చినట్టుగా వ్యవహరించారు. పోలీసువారి ప్రవర్తన చాలా అమర్యాదకరంగావున్నది. వ్రణంతో వారి వదనం తీక్ష్ణ, చాలా అగౌరవంగా వున్నది.

ప్రధాని మమ్మూరు విమానాశ్రయం చేరుకోడానికి కొన్ని గంటల ముందుగా పట్టణంలోని మెయిన్ రోడ్డుపై వాహనాలు రాకపోకలను ఆపివేసి, వాటిని ఇతర మార్గాలగుండా మళ్ళించారు.

ట్రాఫిక్‌ను అదుపులో వుంచడంలో పోలీసుల కృషి పూర్తిగా విఫలమైనట్టు కనబడుతున్నది. ప్రధాని పట్టణం దాటివెళ్ళేవంతవరకు ఎక్కడహుటాహుటా కార్లు, ఇతర వాహనాలు వెళ్ళడానికి వీలులేక అల్లాడిపోయాయి పరిణామంగా రోడ్లలో జనం మీదబడాలి అస్కారం లేకపోయింది.

ప్రధాని విమానం మమ్మూరు విమానాశ్రయంలో దిగడానికి కొన్ని గంటలసేపు ముందుగా పోలీసు అధికారులు, స్పెషల్ బ్రాంచి సిఐడి. అధికారులు గుంపులుగు పులుగాచేరి, ప్రధానిని చూడడానికివచ్చి పేలాడి ప్రజలపై, ప్రెస్ ఫొటోగ్రాఫర్లపైన వర్షాలు పిలేరులపైనను దురుసుగా వ్యవహరించారు.

నడక పేటికద్దకు వీలవడానికి ప్రెస్ ఫొటోగ్రాఫర్లను పోలీసువారు అనుమతించలేదు. పైగా ప్రధాని కారువెంట అనుసరించడానికి ఉద్దేశించబడిన జీపులో వారికి స్థానం ఇవ్వడానికి నిరాకరించారు.

ప్రధాని పర్యటనలో పాల్గొనడానికి అధికారం పొందిన ఒక ప్రెస్ ఫోటోగ్రాఫర్ పోలీస్ సూపరింటెండెంట్ దగ్గరకు వెళ్ళి తన గుర్తింపు పత్రాలను చూపగా, ప్రధాని కారువెంట వెళ్ళడానికి ప్రభుత్వ ఫొటోగ్రఫర్లకు తప్ప ఇతరులకు అనుమతించరాదు"అని ఆ ఫోటోగ్రఫర్ సూపరింటెండెంట్ అనగా ముందు ఫిలిప్పీన్ వచ్చికా విలేకరులను అక్కడనుంచి వెళ్ళి ఎక్కడైన మెయిన్ రోడ్డుపై నిలబడండి అని ఆదేశించాడు. దీనికి వచ్చిన విలేకరులు సమాధానమిచ్చేలోగా కొంతమంది పోలీసు అధికారులు వచ్చి వారందరినీ వెనక్కి నెట్టడానికి ప్రయత్నించారు, అయితే వారు పోలీసులను నెట్టడానికి అవకాశ మివ్వలేదు. కొంతమంది విలేకరులు సమాధానమిచ్చే లోగా కొంతమంది పోలీసు అధికారులు వచ్చి వారందరినీ వెనక్కి నెట్టడానికి ప్రయత్నించారు, అయితే వారు పోలీసులను నెట్టడానికి అవకాశ మివ్వలేదు. కొంతమంది విలేకరులు సమాధానమిచ్చే లోగా కొంతమంది పోలీసు అధికారులు వచ్చి వారందరినీ వెనక్కి నెట్టడానికి ప్రయత్నించారు, అయితే వారు పోలీసులను నెట్టడానికి అవకాశ మివ్వలేదు. కొంతమంది విలేకరులు విమానాశ్రయం వదలి వెళ్ళిపోయారు.

ఒక ప్రైవేట్ ఫొటోగ్రఫర్ నడకదారిలోకి వచ్చేశాడు. ప్రధాని ప్రజ గిస్తున్నంతసేపు నడకవేక ముందు నిలబడి వుండడం ఎలా సంభవించిందో మరి దాని అశ్చర్యంగా వున్నది. పోలీసు అధికారులు ఫొటోగ్రఫర్ విషయంలో ఎందుకు ఉదాసీన వైఖరిని ప్రదర్శించారో?

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమానాశ్రయంలో దిగగానే ఎక్కడ దూసుకు రణగొణి, గుదరగోళం బయలుదేరింది. ప్రధాని ప్రయాణంచేసిన విమానం పెట్ట గ్గరినుంచి విమానాశ్రయంలో సిద్ధంగా వుంచిన కారు గ్గరకు "ఎర్" అకాంగంగల ఒక తివాచిని పరిచారు. ప్రధాని విమానంనుంచి బయటకు వచ్చి పామియానా దగ్గరకు నడచి వెళ్ళారు. అప్పుడు జనమెవ్వరు ముఖ్యులు శ్రీ, ఇతరులు, తదితర ప్రముఖులు వున్నారు. ఇతరులు అదుపులేని జనసమూహం ప్రధాని చుట్టుముట్టి పూండడమ మహాకష్టంగాడు. తుదకు గా ప్రధాని పామియానాకు అతి సమీపంగా చేరుకున్నారు. పామియానాలో వరకు గుసగుసలాడుతూ, తుదకు అతి కష్టంమీద ప్రధాని, ముఖ్యమంత్రి ప్రత్యేక కారు దగ్గరకు చేరుకున్నారు.

ప్రధాని వరంగల్ నుండడానికి వీలుగా సిద్ధంచేసిన కారును దూరంగా ఎక్కడో ఉంచి ఒక ముఖ్యమంత్రి విలేకరులపై అగ్రహావేశం ప్రదర్శించారు.

బహిరంగ సమావేశం జరిగేలోపుకూడా బందోబస్తు ఏర్పాట్లు అధ్వాన్నంగా వున్నాయి. ప్రజలను అదుపులోపు చే సామర్థ్యం లేక పోలీసులు జనంపై లాఠీలను ప్రయోగించారు. పరిణామంగా ప్రజలు అగ్రహంతో పోలీసులపై విరుచుకుపడ్డారు.

ప్రధాని వరంగల్‌నుంచి వెళ్ళిపోయిన వెంటనే సభాస్థలి ప్రముఖులు అక్కడ నుంచి ముందుగా జారి వెళ్ళడానికి వీలు లేకపోయింది. కార్లు, వాహనాలు అక్కడ అస్తవ్యస్తంగా ఆగి వుండడమే దీనికి కారణం.

బహిరంగ సమావేశం తరువాత కాకతీయ మెడికల్ కాలేజి వెళ్ళే మెయిన్ రోడ్డుపై వాహనాలు రాకపోకలకు పోలీసులు అనుమతి నివ్వలేదు. పోలీసులు వారిపట్ల వచ్చిన తిరగలేక పోయారు. పోలీసులు ఇతర మార్గాలగుండా మళ్ళించారు.

వియత్నాం సంక్షోభం:

బౌద్ధ సన్యాసుల చే నిషేధాల ఉల్లంఘన

ప్రభుత్వ దళాలచే రెండు పగోడాల స్వాధీనం

సైగాన్, జూన్ 25 —

దక్షిణ వియత్నాం ప్రభుత్వ సేనలు నిన్న ఒక్కడ బౌద్ధ సన్యాసులకు చెందిన రెండు ముఖ్యమైన పగోడాలను స్వీకరించాయి

ప్రదర్శన జరపాలన్న బౌద్ధులపై సైగాన్ మొన్న ఇచ్చిన ఆజ్ఞలను వియత్నాం ప్రభుత్వ సేనలు కాపలా వున్నాయి

సైగాన్ పాలకులపై అరికి, అ ప్రభుత్వానికి అమెరికా అందిస్తున్న సహాయానికి వ్యతిరేకంగా మొన్న తమను తాముకా ఆత్మాహుతి జరపడం చేసిన ఇద్దరు బౌద్ధసన్యాసి లక్ష్యాన్ని ఆత్మాహుతి మాదిరిగా ఈ ప్రదర్శన జరపాలని బౌద్ధ సన్యాసులు సంకల్పించారు.

ఈ ప్రదర్శన జరపడానికి అనుమతించవలసిందని స్థానిక బౌద్ధ నాయకులు ఏప్రిల్ నెలలోనే నిన్న కోరారు. కాని ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని గ్రహించలేదు.

అయినా ప్రదర్శన జరపడం కోసం పెక్కుమంది బౌద్ధ సన్యాసులు నిన్న ఉదయం ఈ పగోడాల వద్దకు చేరారు.

నిషేధాజ్ఞల ఉల్లంఘన నేరం క్రింద వారిలో అడుగుదిని అరెస్టుచేశారు.

ప్రభుత్వ సేనలు నిన్న ఒక పగోడా నుంచి మొన్న ఆత్మ బలిదానం చేసిన ఇద్దరు బౌద్ధ సన్యాసుల అవశేషాలను వశపరచుకొన్నట్టు బౌద్ధ సన్యాసులు, ఇతరులు అన్నారు.

ఉన్నత పోలీసు అధికారి పర్యవేక్షణకింద ఆ అవశేషాలను బస్సులో పేక్కడికో తీసుకుపోయినట్టు బౌద్ధ సన్యాసులు చెప్పారు.

ఈ వారంలో ఆత్మాహుతి సైనికులు దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికులు 63 మంది గెరిల్లాలను పంపించబట్టి తెలుస్తున్నది.

దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలవారు 32 మంది వియత్‌కాంగ్‌లను వధించినట్టు సైనిక ప్రతినిధి ఒకరన్నారు.

అమెరికన్ పార్టా టూలు 341 మంది వియత్‌కాంగ్‌ను వధించారు.

అమెరికా ప్రతినిధుల సభ అప్రోప్రియేషన్సు కమిటీ నివేదిక

వాషింగ్టన్, జూన్ 25— జూలై ఒకటవ తేదీనుంచి ప్రారంభం కావన్న 1967 ఆర్థిక సంవత్సరంలో వియత్నాం పోరాటానికి ఇతర కార్యకలాపాలకు వీలుగా రక్షణ శాఖకు 5,86,100 లక్షల డాలర్లను ఇవ్వాలని అమెరికా ప్రతినిధుల సభ అప్రోప్రియేషన్సు కమిటీ నిన్న సిఫారసు చేసింది.

అమెరికన్ సెనెటర్ ప్రతిపాదనకు చైనా తిరస్కృతి

పీకింగ్, జూన్ 25— వియత్నాం సమస్యపై ఏడేళ్ళ గమంత్రుల స్థాయిలో అమెరికన్ సెనెటర్ ఒకరు చేసిన ప్రతిపాదనను చైనా నిన్న త్రోసివేసింది.

చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కాదని తెలిపారు.

అమెరికా దురాక్రమణ సైనికులు వియత్నాంలో పోరాటం అడుగుతున్నట్టు ఆ ప్రతినిధి అన్నారు.

శత్రు దురాక్రమణ అంతం కావాలని దక్షిణ వియత్నాం నుంచి అమెరికా సేనలను తమవంతు వారని ఆయన అన్నారు.

ఫ్రాన్సు, రష్యాల మధ్య అంగీకారం

మోస్కో, జూన్ 25 — వియత్నాంలో పోరాటాన్ని అంతంచేయడం, యుద్ధానికి వత్తి

గంగాధర్

బాబూ మూవీస్
ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో
పిలకా గణపతి శాస్త్రి కథ

విరాళి నేత్రాలు

ఆచార్య ఆత్రేయ రచన,
కె.వి.మహదేవన్ సంగీతం.
అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య,
గుమ్మడి వెంకటేశ్వరరావులకు
అపురూపమైన కొత్తరకం పాత్రలు-
రంగులలో తయారు కాబోతున్న
ఈ శృంగార గాథా లహరిలో
నాయికగా నటించడానికి
తరంగం లాంటి "కొత్తతార" కావాలి.
నటించాలనే ఆసక్తి, నటించగలననే
మనోశక్తి, గల అందమైన తెలుగు
అమ్మాయికి అపూర్వమైన అవకాశం.



జూలై 31వ తేదీలోగా మా
కార్యాలయానికి వేరువేరుగా
కాబినెట్ సైజులోనూ Portrait
Profile రెండు ఫొటోలు
కాబినెట్ సైజులోనూ Full Figure
ఒక ఫొటో పంపుచూ
ఎత్తు, చదువు, నాటకానుభవాలు
వ్రాస్తూ- తండ్రి, భర్త, లేక సంరక్షకుని
అనుమతి పత్రంతో సహా-
మాఆఫీసుకు, ఈక్రింది అడ్రస్‌కు
పంపించవలసినది.

నిర్మాత: సి. సుందరం
బాబూ మూవీస్
19. ఫస్టు మైన్ రోడ్
సి.ఐ.టి. కాలనీ
మద్రాస్-4

క్రీడాభిరామం

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు:

క్వార్టర్ ఫైనల్స్‌కు రాల్‌స్టన్, డేవిడ్‌సన్‌లు

వింబుల్డన్, జూన్ 25 — ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్‌లో అరవ సీడెడ్ ఆటగాడు టెన్నిస్ రాల్‌స్టన్ (అమెరికా) ఓవెన్ డేవిడ్‌సన్, బాల్ హెచ్.టి (ఆస్ట్రేలియా) క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. మొత్తం ఎనిమిది స్థానాలలో మిగతా అయిదు స్థానాలు ఈ రోజు పూర్తి అవుతాయి.

మిస్ సింగిల్స్‌లో 18వ అంకి ఆస్ట్రేలియాకు చెందిన థాంపియన్ మార్గరెట్ స్మిత్, బ్రెజిల్‌కు చెందిన మేరీ బూనోలు చేరుకున్నారు.

మిస్ స్మిత్ కాలిఫోర్నియాకు చెందిన జై ఏ ఆల్వార్డ్‌ను ఓడించింది. మిస్ బూనో సెంట్రల్ కోర్టులో టోర్నమెంట్‌ను ఓడించింది.

పరిణామాలు:

పురుషుల సింగిల్స్ [నాలుగవ రౌండ్]: రాల్‌స్టన్ [అమెరికా] డర్మన్ [ఫ్రాన్సు]పై 4-6 6-3 6-4 6-4 స్కోరుతోను, డెవిడ్‌సన్ (ఆస్ట్రేలియా) ఒక్కర్ (నెదర్లాండ్స్)పై 6-1 2-6 6-3 6-3 స్కోరుతోను, హెచిత్ (ఆస్ట్రేలియా) బాక్ (ఆస్ట్రేలియా)పై 4-6, 6-4, 7-5, 6-1 స్కోరుతోను ఓడించారు.

స్త్రీల సింగిల్స్ (మూడవ రౌండ్): మిస్ వాంజిర్ (దక్షిణాఫ్రికా) మిస్ హాలిక్స్ (అమెరికా) పై 6-3 6-1 స్కోరుతోను, మిసెస్ జోన్స్ (బ్రిటన్) మాక్లినాన్ (బ్రిటన్) పై 6-0, 6-2 స్కోరుతోను, మిస్ టవే (అమెరికా) మిస్ బెట్లీ (బ్రిటన్) పై 3-6, 6-4, 6-2 స్కోరుతోను, మిస్ మేరీ బూనో (బ్రెజిల్) మిస్ ప్రెట్జ్ (అమెరికా)పై 6-2 6-0 స్కోరుతోను, మిస్ మార్గరెట్ స్మిత్ [ఆస్ట్రేలియా] మిస్ ఆల్వార్డ్ (అమెరికా)పై 6-1, 6-2 స్కోరుతోను, మిస్ గ్రోనెవాల్ (నెదర్లాండ్స్) మిస్ బేలన్ (అర్జెంటైనా)పై 4-6 6-4, 6-4 స్కోరుతోను, మిసెస్ కింగ్ (అమెరికా) మిసెస్ బి స్టోర్ (నెదర్లాండ్స్)పై 6-4, 6-3 స్కోరుతోను ఓడించారు.

భారతీయ ఆటగాడు జైదీప్‌ముఖర్జీ పురుషుల సింగిల్స్‌లో హెలెబర్గ్‌ను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

పోలీసు హెడ్ క్వార్టర్స్ జట్టుపై కాలేజీ ఓల్డు బాయెస్ గెలుపు

హైదరాబాద్, జూన్ 25— ఇక్కడి గోషామహల్ వద్ద పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో జరుగుతున్న రహీం నక్కడిలిగ్ పోటీలలో సిటీ కాలేజ్ ఓల్డ్ బాయెస్ హెడ్ క్వార్టర్స్ పోలీసు జట్టును ఓడించారు.

జింఖానా గ్రౌండ్స్‌లో ఎలక్ట్రిసిటీ క్రికెట్ క్లబ్, ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం రెండు గోల్సు చేశాయి.

భారత స్టేట్ బ్యాంకి క్రికెట్ జట్టు సింహళం పర్యటన

కొలంబో, జూన్ 25 — పేరుగాంచిన టెస్ట్ ప్లేయర్స్‌తో స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా క్రికెట్ జట్టు ఆగస్టు నెలలో సింహళంలో 15 రోజుల పాటు పర్యటించనున్నది.

సింహళం మర్చెంట్ క్రికెట్ అసోసియేషన్ ఆహ్వానంపై ఈ జట్టు ఆగస్టు మూడవ తేదీ నుంచి 18వ తేదీవరకు సింహళంలో పర్యటించి, మూడు మ్యాచ్‌లలో ఆడతాయి.

గుడివాడ తాలూకా వెయిట్‌లిఫ్టర్ల సమావేశం

గుడివాడ, జూన్ 25—గుడివాడ తాలూకా వెయిట్‌లిఫ్టర్ల సమావేశం 12వ తేదీన మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎస్. రంగారావు అధ్యక్షతన ఎ. జి. మునిసిపల్ హైస్కూల్‌లో జరిగినది.

శ్రీయుతులు కె. రంగదాసు చౌదరి, వి. రంగారావు, టి. వి. పురుషోత్తం వ్యాయామ విద్యను గురించి ప్రసంగించారు. గుడివాడ వెయిట్‌లిఫ్టర్ల సంఘానికి ఈ కింది వారు ఎన్నికైనారు: అధ్యక్షులు: శ్రీ అడ్డుమిల్లి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. లక్ష్మీకుమార్, శ్రీ ఎస్. వెంకటరామయ్య, కార్యదర్శి, కోశాధికారి: శ్రీ కిమ్మరి రామకృష్ణారావు, సహాయ కార్యదర్శులు: శ్రీ ఆర్. డి. ప్రసాద్, శ్రీ కొలిన సత్యనారాయణ, సభ్యులు: శ్రీయుతులు బి. వి. రావు, పి. వి. రామారావు, ఎస్. సూర్యనారాయణ, కె. మూర్తి.

కృష్ణా జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు

విజయవాడ, జూన్ 25 — కృష్ణా జిల్లా వెయిట్‌లిఫ్టర్ల సంఘ కార్యవర్గ సమావేశం 19వ తేదీన మాదుకి వ్యాయామశాలలో శ్రీ సుంకర సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమై, ఈ ఏడాది జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీలను గుడివాడలో జరపాలని తీర్మానించారు.

చిన్నతరహా వార్తాపత్రికల ఎడిటర్ల స్థాయీ సంఘం

హైదరాబాద్, జూన్ 25— మాయల్ నగర్‌లోని ఉర్దూహాల్‌లో 25వ తేదీ ఉదయం 10.30 గంటలకు అఖిల భారత చిన్నతరహా, మధ్యతరహా వార్తాపత్రికల ఎడిటర్ల అసోసియేషన్ స్థాయీ సంఘం సమావేశం జరుగుతుంది.

మీనంబాకంవద్ద కొత్త విమాన శ్రయాన్ని నిర్మించడానికి స్థలాన్ని ఎన్నికచేసే విషయమై ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియవచ్చింది.

ధరవరలు

ధాన్యం ధరలు

విజయవాడ, జూన్ 25—

వరుగులు 75 కిలోగ్రా	29.25
సంబర్లు (కిందీ)	30.25

నిత్యావసరం ధరలు

సంబర్లు (కిందీ) 100 కిలోగ్రా	78.00
అప్పుడు	68.45

అపరాలు

కందులు	100 కిలోగ్రా	77.00
మినుములు		93.00
పెసలు		93.00
శనగలు		123.83
పేరుశనగకాయలు		138.95
పేరుశనగనూనె		442.40
పేరుశనగపప్పు		202.50

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	333.00
10 గ్రాములు	3.40

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	కొత్తవి	300.00
	పాతవి	340.00
పాలకొల్లులో	కొత్తవి	290.00
	పాతవి	320.00
అమలాపురం	పాతవి	300.00
	కొత్తవి	270.00

మద్రాసు మార్కెట్ ఓపెనింగ్

మద్రాసు, జూన్ 25—

పేరుశనగనూనె	434.00
ఆముదంనూనె	335.00
పేరుశనగవెండి	47.00
పేరుశనగపప్పు	167.00

Printed and Published by K. L. N. Prasad at
Andhra Printers Ltd., VIJAYAWADA—2.
Editor : Narla Venkateswara Rao.